## కవిత బెయిల్ పిటిషన్ కొట్టివేత



2



TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక


# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

మంగళవారం జూలై 2,2024








సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం జూలై 2,2024 పేజీలు :8 వెల :రూ 6/-


## తుది దశకు
# మంత్రివర్గ విస్తరణ

### రేపు ఢిల్లీ వెళ్లనున్న సీఎం రేవంత్! కొత్త అమాత్యులు ఎవరో తేల్చే అవకాశం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నూతన అధ్యక్షుని నియామకంపై తుది నిర్ణయం కోసం కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఇప్పటికే కొంత కసరత్తు జరిగినా, ఈ వారంలో తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉండటంతో మరోసారి పార్టీ అధిష్ఠానంతో చర్చించనున్నారు. ఎక్కువసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల ముందు చేరికల సమయంలో ఇచ్చిన హామీలు, సామాజిక న్యాయం తదితర అంశాల ప్రాతిపదికన విస్తరణ జరుగుతుందని పార్టీవర్గాలు పేర్కొంటున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 3న ఢిల్లీకి వెళ్లే అవకాశముంది. గత వారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇంట్లో జరిగిన సమావేశంలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ పాల్గొన్నారు. మళ్లీ వీరంతా పాల్గొంటారా... ముఖ్యమంత్రే అధిష్ఠానంతో చర్చించి ఖరారు చేస్తారా అన్నది చూడాల్సి ఉంది.

**ఏడెనిమిది మందికి పదవులు**

నిబంధనల ప్రకారం మంత్రివర్గంలోకి మరో ఆరుగురిని తీసుకోవచ్చు. ప్రస్తుతం నలుగురు/ఐదుగురికి అవకాశం ఇస్తారని, మిగిలిన ఖాళీలను తర్వాత నింపుతారని తెలుస్తోంది. మంత్రులతోపాటు ఉప సభాపతి, చీఫ్ విప్, పీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేసే అవకాశముంది. మొత్తంగా ఏడెనిమిది మందికి ఈ పదవులు లభించొచ్చు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రస్తుతం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. ఉమ్మడి రంగారెడ్డి నుంచి స్పీకర్ ఉన్నారు. ఇదే జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన వారె మిగతా 2 పేజీలో

## హైకోర్టులో కేసీఆర్‌కు
# ఎదురుదెబ్బ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



భారాస అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు సీజే ధర్మాసనం కొట్టేసింది. విద్యుత్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ కేసీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈక్రమంలో ఆయన తరఫు న్యాయవాదుల వాదనతో హైకోర్టు విభేదించింది. మరోవైపు నిబంధనల మేరకే విద్యుత్ కమిషన్ వ్యవహరిస్తోందని అడ్వొకేట్ జనరల్(ఏజీ) తెలిపారు. కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని చెప్పారు. ఏజీ వాదనలను హైకోర్టు సమర్థించింది. విద్యుత్ కమిషన్ విచారణను కొనసాగించొచ్చంటూ స్పష్టం చేసింది. జస్టిస్ నరసింహారెడ్డి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని వాదనల సందర్భంగా హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. విద్యుత్ కమిషన్ ఛైర్మన్ ముందే ఓ నిర్ణయానికి వచ్చినట్లు ఆధారాలు లేవని చెప్పింది. కారణంతో జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి పక్షపాత ధోరణితో వ్యవహరించారని అంటున్నారన్నారు. అనుమానించడం కాదని, దానికి తగిన ఆధారాలు చూపించాలని హైకోర్టు కోరింది. జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిపై చేసిన ఆరోపణలను నిరూపించడంలో కేసీఆర్ విఫలమయ్యారని పేర్కొంది. కేసీఆర్‌కు జారీ చేసిన నోటీసుల్లో కమిషన్ ఛైర్మన్ ఎక్కడా మిగతా 2 పేజీలో

# 6న కలుద్దాం

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను లేఖలో ప్రస్తావించారు. విభజన హామీల పరిష్కారానికి కలిసి చర్చించుకుందామని ఈ సందర్భంగా కోరారు. విభజన జరిగి పదేళ్లు దాటినా కొన్ని అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. పరస్పర సహకారం.. తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందని లేఖలో తెలిపారు. ఈనెల 6న ముఖాముఖి కలిసి చర్చించుకుందామని చంద్రబాబు లేఖలో ప్రతిపాదించారు. ఉమ్మడి అంశాలను సామరస్య పరిష్కారానికి ఎదురు చూస్తున్నట్లు విభజన హామీల పరిష్కారానికి కలిసి చర్చించుకుందామని ఈ సందర్భంగా కోరారు. విభజన జరిగి పదేళ్లు దాటినా కొన్ని అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. పరస్పర సహకారం.. తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందని లేఖలో తెలిపారు. ఈనెల 6న ముఖాముఖి కలిసి చర్చించుకుందామని చంద్రబాబు లేఖలో ప్రతిపాదించారు. పదేళ్లు దాటినా కొన్ని అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. పరస్పర సహకారం.. తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందని లేఖలో తెలిపారు. ఈనెల 6న ముఖాముఖి కలిసి చర్చించుకుందామని చంద్రబాబు లేఖలో ప్రతిపాదించారు. ఉమ్మడి అంశాలను సామరస్య పరిష్కారానికి ఎదురు చూస్తున్నట్లు చంద్రబాబు మిగతా 2 పేజీలో

# ఏటా ఉద్యోగాల భర్తీ!




**రెండు వారాల్లో ఉద్యోగ క్యాలెండర్**

**స్పష్టంగా నోటిఫికేషన్లు, పరీక్షలు, ఫలితాల తేదీలు**

**షెడ్యూలు ప్రకారమే గ్రూప్-2 నిర్వహణప్రభుత్వం అడుగులు**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రంలో నిరంతర ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. నిరుద్యోగులు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా నోటిఫికేషన్‌లతో కూడిన ఉద్యోగ క్యాలెండర్ వెలువరించేందుకు సమాయత్తమవుతోంది. ప్రధానంగా ఈ ఏడాదికి సంబంధించి రెండు వారాల్లో ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని నిర్ణయించింది. టీజీపీఎస్సీ భర్తీ చేసే గ్రూప్-1, 2, 3, 4 ఉద్యోగాలతో పాటు గురుకులాలు, పోలీసు, వైద్య నియామక బోర్డుల నోటిఫికేషన్లు, ఇతర విభాగాల పోస్టులన్నింటినీ ఇందులో పొందుపరచనుంది. ఉద్యోగ క్యాలెండర్ విడుదలపై నిర్ణయం తీసుకొన్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

**ముసాయిదా నోటిఫికేషన్ సిద్ధం**

ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ ప్రకటనలు వెలువరించేందుకు ప్రభుత్వ విభాగాలు ఎప్పటికప్పుడు ఖాళీల్ని గుర్తించాలని టీజీపీఎస్సీ అన్ని విభాగాలకు లేఖలు రాసింది. ప్రామాణిక ముసాయిదా ఉద్యోగ నోటిఫికేషన్‌ను సిద్ధం చేసింది. ప్రభుత్వ విభాగాధిపతులు, నియామక బోర్డుల నుంచి అవసరమైన ప్రతిపాదనలు స్వీకరించి తుదిరూపు తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిని పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. "రానున్న మూడేళ్లలో పదవీ విరమణ చేయనున్న వారితో ఏర్పడే ఖాళీలను గుర్తించాలి. అసలు ఖాళీల సంఖ్యతో ప్రమేయం లేకుండా ఏటా మిగతా 2 పేజీలో

# ఆలయాలు వ్యాపార కేంద్రాలు కావు!

### పెరిగిన ఖర్చులను ప్రభుత్వం భరించాలి

### తీర్పు వెలువరించిన హైకోర్టు


**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఆలయాలు వ్యాపార కేంద్రాలు కావని.. ఆదాయం పెంచుకోవడానికి ఆలయాలు వ్యాపార దృక్పథంతో పనిచేయజాలవని హైకోర్టు స్పష్టం చేసింది. ఆదాయాన్ని మించి ఖర్చులున్నప్పుడు ఆ లోటును ప్రభుత్వం భర్తీ చేయాల్సి ఉంటుందని పేర్కొంది. భక్తుల విరాళాలు, కానుకలతో ఆలయాలను నిర్వహించే సంప్రదాయం కొనసాగుతోందని పేర్కొంది. వేలాల ద్వారా ఆదాయం పెంచుకోవడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నాలతో ఆలయాలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయని వ్యాఖ్యానించింది. సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో కొవిడ్ కారణంగా వ్యాపారులు కోల్పోయిన లైసెన్సు కాలాన్ని 5 నెలల పాటు పొడిగించాలంటూ తీర్పును వెలువరించింది. 292 రోజుల లైసెన్సు కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోకుండా.. చీరలు, జాకెట్ ముక్కలు, కొబ్బరిచిప్పల సేకరణ నిమిత్తం మహంకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి గత ఏడాది మార్చి 3న జారీచేసిన టెండరు నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ ఎన్.నవీన్‌కుమార్, మరొకరు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 2020 ఏప్రిల్ 1 నుంచి 2021 మార్చి 31 వరకు పిటిషనర్లకు హక్కులు ఉన్నాయని, అయితే కొవిడ్ కారణంగా దుకాణాలను మూసివేయడంతో 292 రోజులు పొడిగిస్తూ 2021 డిసెంబరు 17న ప్రభుత్వం మెమో జారీ చేసిందని, దీన్ని అమలుచేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. దీనికి విరుద్ధంగా ఈవో టెండరు నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. దేవామిగతా 2 పేజీలో

# తుది దశకు మంత్రివర్గ విస్తరణ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నూతన అధ్యక్షుని నియామకంపై తుది నిర్ణయం కోసం కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరోసారి దిల్లీకి వెళ్లనున్నారు. ఇప్పటికే కొంత కసరత్తు జరిగినా, ఈ వారంలో తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉండటంతో మరోసారి పార్టీ అధిష్ఠానంతో చర్చించనున్నారు. ఎక్కువసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల ముందు చేరికల సమయంలో ఇచ్చిన హామీలు, సామాజిక న్యాయం తదితర అంశాల ప్రాతిపదికన విస్తరణ జరుగుతుందని పార్టీవర్గాలు పేర్కొంటున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 3న దిల్లీకి వెళ్లే అవకాశముంది. గత వారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇంట్లో జరిగిన సమావేశంలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ పాల్గొన్నారు. మళ్లీ వీరంతా పాల్గొంటారా... ముఖ్యమంత్రే అధిష్ఠానంతో చర్చించి ఖరారు చేస్తారా అన్నది చూడాల్సి ఉంది.

**ఏడెనిమిది మందికి పదవులు**

నిబంధనల ప్రకారం మంత్రివర్గంలోకి మరో ఆరుగురిని తీసుకోవచ్చు. ప్రస్తుతం నలుగురు/ఐదుగురికి అవకాశం ఇస్తారని, మిగిలిన ఖాళీలను తర్వాత నింపుతారని తెలుస్తోంది. మంత్రులతోపాటు ఉప సభాపతి, చీఫ్ విప్, పీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేసే అవకాశముంది. మొత్తంగా ఏడెనిమిది మందికి ఈ పదవులు లభించొచ్చు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రస్తుతం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు.

ఉమ్మడి రంగారెడ్డి నుంచి స్పీకర్ ఉన్నారు. ఇదే జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన వారెవ్వరూ లేరు. భారాస నుంచి దానం నాగేందర్ చేరినా, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రస్తుతం జూపల్లి కృష్ణారావు ఉండగా, ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించినందున మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం రానుంది. ఉమ్మడి నిజామాబాద్ నుంచి సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది.

ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరేటప్పుడు ఇచ్చిన హామీ మేరకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి పదవి దక్కుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి నల్గొండ నుంచే దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ పేరు కూడా వినిపిస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు అవకాశముండగా, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్‌రావు గట్టిగా ప్రయత్నిస్తున్నారని పార్టీవర్గాలు తెలిపాయి. ఉమ్మడి వరంగల్ నుంచి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కూడా గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

**సామాజిక సమీకరణాలే కీలకం**

ఎవరి ప్రయత్నాలు ఎలా ఉన్నా... మంత్రివర్గ విస్తరణలో సామాజిక సమీకరణాలు కీలక భూమిక పోషించనున్నాయి. పీసీసీ అధ్యక్ష పదవిని బీసీలకు ఇస్తే... లంబాడాల నుంచి ఒకరికి ఉపసభాపతి లేదంటే చీఫ్ విప్ దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ పదవుల్లో ఒకదానికి డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ పేరును సైతం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్ష పదవిని ఎస్సీలకిస్తే ఇతర పదవుల్లో సమీకరణాలు మారతాయి. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై మంగళవారంతో చర్చ ముగియనుంది. బుధవారం నుంచి కాంగ్రెస్ అధిష్ఠానంలోని ముఖ్య నాయకులు అందుబాటులో ఉంటారు. అదేరోజు సీఎంతో ఇతర నాయకులు దిల్లీకి వెళ్లి తుది నిర్ణయం తీసుకొనే అవకాశముంది.

# కేసీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

భారాస అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు సీజే ధర్మాసనం కొట్టేసింది. విద్యుత్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ కేసీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈక్రమంలో ఆయన తరఫు న్యాయవాదుల వాదనతో హైకోర్టు విభేదించింది. మరోవైపు నిబంధనల మేరకే విద్యుత్ కమిషన్ వ్యవహరిస్తోందని అడ్వొకేట్ జనరల్(ఏజీ) తెలిపారు. కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని చెప్పారు. ఏజీ వాదనలను హైకోర్టు సమర్థించింది. విద్యుత్ కమిషన్ విచారణను కొనసాగించొచ్చంటూ స్పష్టం చేసింది.జస్టిస్ నరసింహారెడ్డి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని వాదనల సందర్భంగా హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. విద్యుత్ కమిషన్ ఛైర్మన్ ముందే ఓ నిర్ణయానికి వచ్చినట్లు ఆధారాలు లేవని చెప్పింది. కేవలం విలేకర్ల సమావేశం నిర్వహించారనే కారణంతో జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి పక్షపాత ధోరణితో వ్యవహరించారని అంటున్నారన్నారు. అనుమానించడం కాదని, దానికి తగిన ఆధారాలు చూపించాలని హైకోర్టు కోరింది. జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిపై చేసిన ఆరోపణలను నిరూపించడంలో కేసీఆర్ విఫలమయ్యారని పేర్కొంది. కేసీఆర్‌కు జారీ చేసిన నోటీసుల్లో కమిషన్ ఛైర్మన్ ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘించలేదంది. విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణం గురించి తెలుసుకోవడానికే ఆయనకు నోటీసులు జారీ చేశారని స్పష్టం చేసింది. ఇవన్నీ పరిశీలించిన తర్వాత పిటిషన్‌కు విచారణార్హత లేదని తేల్చినట్లు హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది.

# ఏటా ఉద్యోగాల భర్తీ!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

**ముసాయిదా నోటిఫికేషన్ సిద్ధం**

ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ ప్రకటనలు వెలువరించేందుకు ప్రభుత్వ విభాగాలు ఎప్పటికప్పుడు ఖాళీల్ని గుర్తించాలని టీజీపీఎస్సీ అన్ని విభాగాలకు లేఖలు రాసింది. ప్రామాణిక ముసాయిదా ఉద్యోగ నోటిఫికేషన్‌ను సిద్ధం చేసింది. ప్రభుత్వ విభాగాధిపతులు, నియామక బోర్డుల నుంచి అవసరమైన ప్రతిపాదనలు స్వీకరించి తుదిరూపు తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిని పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. "రానున్న మూడేళ్లలో పదవీ విరమణ చేయనున్న వారితో ఏర్పడే ఖాళీలను గుర్తించాలి. అసలు ఖాళీల సంఖ్యతో ప్రమేయం లేకుండా ఏటా గ్రూప్-1, 2, 3, 4 సర్వీసు ఉద్యోగాల నోటిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలి. ఉద్యోగార్థులు, నిరుద్యోగులు తమ భవిష్యత్తును నిర్మించుకునేందుకు ఉపయోగపడేలా క్యాలెండర్ ఉండాలి" అని సీఎం ఆదేశించినట్లు సమాచారం. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) తరహాలో పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా సీఎం స్వయంగా అక్కడికి వెళ్లి ఛైర్మన్‌తో మాట్లాడి, విధానాల్ని తెలుసుకున్న విషయం తెలిసిందే. ముసాయిదా క్యాలెండర్‌లో స్వల్ప మార్పుల అనంతరం త్వరలోనే ఏటా ఉద్యోగ నోటిఫికేషన్ జారీకి ఉత్తర్వులు జారీకానున్నాయి. రాష్ట్ర జాబ్ క్యాలెండర్ రూపకల్పన కార్యాచరణలో టీజీపీఎస్సీ ప్రధాన భూమిక పోషించింది. ఇందులో.. ఏ నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు? ఏ నెలలో పరీక్షలు జరుగుతాయి? నియామక ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందన్న అంశాలపై స్పష్టమైన గడువు ఉంటుంది. ఆ గడువులోగా ఉద్యోగ నియామకాలు పూర్తవుతాయి. న్యాయవివాదాలు తలెత్తకుండా సర్వీసు నిబంధనల ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం, ఉద్యోగ ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులన్నీ వేగంగా లభించేలా కార్యాచరణ సిద్ధమైందని సీఎంఓ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు త్వరలోనే విడుదల కానున్నాయి. అలానే గ్రూప్-2 పరీక్షను షెడ్యూలు ప్రకారం ఆగస్టులో పూర్తిచేసేందుకు సర్కారు సమాయత్తమవుతోంది.

# ఆలయాలు వ్యాపార కేంద్రాలు కావు!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ఆలయాలు వ్యాపార కేంద్రాలు కావని.. ఆదాయం పెంచుకోవడానికి ఆలయాలు వ్యాపార దృక్పథంతో పనిచేయజాలవని హైకోర్టు స్పష్టం చేసింది. ఆదాయాన్ని మించి ఖర్చులున్నప్పుడు ఆ లోటును ప్రభుత్వం భర్తీ చేయాల్సి ఉంటుందని పేర్కొంది. భక్తుల విరాళాలు, కానుకలతో ఆలయాలను నిర్వహించే సంప్రదాయం కొనసాగుతోందని పేర్కొంది. వేలాల ద్వారా ఆదాయం పెంచుకోవడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నాలతో ఆలయాలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయని వ్యాఖ్యానించింది. సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో కొవిడ్ కారణంగా వ్యాపారులు కోల్పోయిన లైసెన్సు కాలాన్ని 5 నెలల పాటు పొడిగించాలంటూ తీర్పును వెలువరించింది. 292 రోజుల లైసెన్సు కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోకుండా.. చీరలు, జాకెట్ ముక్కలు, కొబ్బరిచిప్పల సేకరణ నిమిత్తం మహంకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి గత ఏడాది మార్చి 3న జారీచేసిన టెండరు నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ ఎన్.నవీన్‌కుమార్, మరొకరు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 2020 ఏప్రిల్ 1 నుంచి 2021 మార్చి 31 వరకు పిటిషనర్లకు హక్కులు ఉన్నాయని, అయితే కొవిడ్ కారణంగా దుకాణాలను మూసివేయడంతో 292 రోజులు పొడిగిస్తూ 2021 డిసెంబరు 17న ప్రభుత్వం మెమో జారీ చేసిందని, దీన్ని అమలుచేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. దీనికి విరుద్ధంగా ఈవో టెండరు నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. దేవాదాయశాఖ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్లకు ఇచ్చిన గడువు కంటే అదనంగా.. 2023 ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు కొనసాగించినట్లు తెలిపారు. మళ్లీ పొడిగించాలనే కోరే హక్కు లేదన్నారు. 2020 జూన్ నుంచి అక్టోబరు 30 దాకా ఆలయం తెరిచే ఉందని టికెట్ల విక్రయానికి సంబంధించిన మెమోను పరిశీలించాలన్నారు. రూ.32 లక్షలు పిటిషనర్లు చెల్లించిన పక్షంలో కొనసాగించడానికి అభ్యంతరం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి ఆదాయం పెంచుకోవడానికి అధికారులు అనుసరిస్తున్న చర్యల కారణంగా అవి వ్యాపార కేంద్రాలుగా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక్కడ కొవిడ్ కారణంగా దుకాణాలను మూసివేశారని, 2020లో ఆలయాలు తెరిచినట్లు దేవాలయ అధికారులు సమర్పించిన మెమోలో అధీకృత సంతకం లేదని, అందువల్ల దాన్ని ఆధారంగా పరిగణించలేమన్నారు. లైసెన్సును ఎంతకాలం పొడిగించాలనే లెక్కలపై భిన్న వాదనలున్నాయని, వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని 5 నెలలపాటు పిటిషనర్ల లైసెన్సును పొడిగించాలని ఈవోను ఆదేశిస్తూ పిటిషన్లపై విచారణను మూసివేశారు.

# కవిత బెయిల్ పిటిషన్ల కొట్టివేత

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



భారాస ఎమ్మెల్సీ కవితకు దిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. దిల్లీ మద్యం కేసులో బెయిల్ కోరుతూ ఆమె దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లను జస్టిస్ స్వర్ణకాంతశర్మ నేతృత్వంలోని ధర్మాసనం కొట్టేసింది. ఈమేరకు సోమవారం మధ్యాహ్నం తీర్పు వెలువరించింది. "కవిత మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయి. ఆమె మనీలాండరింగ్‌కు పాల్పడలేదన్న అభిప్రాయానికి మేము రాలేకపోయాం. ఈడీ కోర్టు ముందుంచిన సాక్ష్యాధారాలు, పీఎంఎల్ఏ సెక్షన్ 50 కింద సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాలు, సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద అప్రూవర్లు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, దర్యాప్తు సంస్థలు సేకరించిన ఇతర డాక్యుమెంటరీ సాక్ష్యాధారాలు, చాట్స్‌ను బట్టి పిటిషన్ కవితకు వ్యతిరేకంగా పీఎంఎల్ఏ సెక్షన్ 3 కింద మనీలాండరింగ్‌కు సంబంధించిన ప్రాథమిక సాక్ష్యాలున్నాయి. నేరపూరిత ఆర్జనకు సంబంధించిన ప్రక్రియ, కార్యకలాపాల్లో ఆమె పాలుపంచుకున్నట్లు ఈడీ సేకరించిన సాక్ష్యాధారాలను బట్టి ప్రాథమికంగా కనిపిస్తోంది" అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఆమె ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉన్నారు. ఈకేసులో బెయిల్ కోసం కవిత దాఖలుచేసిన పిటిషన్లను కొట్టేస్తూ ఇక్కడి రౌజ్ అవెన్యూ కోర్టు మే 6న తీర్పు వెలువరించడంతో దాన్ని సవాల్‌చేస్తూ ఆమె మే 9న దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మే 24 నుంచి 28 వరకు వాదనలు కొనసాగాయి. న్యాయమూర్తి స్వర్ణకాంతశర్మ మే 28వ తేదీన జడ్జిమెంట్ రిజర్వు చేస్తూ అదే నెల 30 లేదా 31వ తేదీల్లో తీర్పునిచ్చే ప్రయత్నం చేస్తామని ప్రకటించారు. ఆ తర్వాత న్యాయస్థానానికి వేసవి సెలవులు ప్రారంభం కావడంతో తీర్పు వెలువరించలేకపోయారు. సోమవారం కోర్టు పునఃప్రారంభమైన నేపథ్యంలో సీబీఐ, ఈడీ కేసులు రెండింట్లోనూ ఆమె బెయిల్ పిటిషన్లను కొట్టేస్తూ తీర్పునిచ్చారు. దిల్లీ మద్యం విధానాన్ని తనకు అనుకూలంగా మార్చడానికి వీలుగా కవిత ఆప్ అగ్రనేతలకు రూ.100 కోట్ల ముడుపులు చెల్లించారన్నది దర్యాప్తు సంస్థల ఆరోపణ. ఈ కేసులో ఆమె కీలకపాత్రధారి కాబట్టి బెయిల్ ఇవ్వొద్దని, దర్యాప్తు కీలకదశలో ఉన్న ప్రస్తుత తరుణంలో ఆమె బయటికొస్తే సాక్షులను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని ఈడీ, సీబీఐ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. కవిత తరఫు న్యాయవాదులు మాత్రం మహిళగా, తల్లిగా, నాయకురాలిగా ఆమెకున్న బాధ్యతలను గుర్తించి బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఆమెకు వ్యతిరేకంగా వాంగ్మూలాలు తప్పితే ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంతశర్మ సీబీఐ, కవిత తరఫు న్యాయవాదులు మాత్రం మహిళగా, తల్లిగా, నాయకురాలిగా ఆమెకున్న బాధ్యతలను గుర్తించి బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఆమెకు వ్యతిరేకంగా వాంగ్మూలాలు తప్పితే ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంతశర్మ సీబీఐ, ఈడీ వాదనలను పరిగణనలోకి తీసుకొని కవిత దాఖలుచేసిన రెండు బెయిల్ దరఖాస్తులనూ తిరస్కరిస్తూ తీర్పు వెలువరించారు. దీనిపై కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
మంగళవారం జూలై 2,2024
హైదరాబాద్

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ను కీ.శే వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల వెంకట్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది .

ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరాములు, లక్ష్మీ కాంత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాలిమ్ ఖయ్యూం గారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించిన మున్సిపల్ చైర్మన్

అక్షర విజేత గద్వాల్ జులై 1/

గద్వాల పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త మైనార్టీ నాయకుడు మాలిమ్ ఖయ్యూం అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ వారి స్వగృహానికీ వెళ్లి అయన పార్థివదేహాన్నికి పూలమాల వేసి ఘన నివాళులుఅర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. చైర్మన్ వెంట కౌన్సిలర్ శ్రీను మహేష్ కాంగ్రెస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షులు ఇషాక్ తదితరులు ఉన్నారు.



## మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన...

### జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ.బండ్ల చంద్రశేఖర్ రెడ్డి .



అక్షర విజేత గద్వాల్ జులై 1/

గద్వాల పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త మైనార్టీ నాయకుడు మాలిమ్ ఖయ్యూం అనారోగ్య కారణంగా మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న లి బండ్ల చంద్రశేఖర్ రెడ్డి . అక్కడికి వెళ్లి మృతుడు పార్థివదేహాన్నికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడుని కోరారు...వీరి వెంట అతికూర్ రెహమాన్,ముజాహిద్, మహమ్మద్ ఇక్బాల్, సనావుల్లాహ్ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు..

## మీ సేవలో డిజిటల్ పేమెంట్ తో సామాన్యులు తికమక..

అక్షర విజేత నేలకొండపల్లి

ఫోన్ పే చేస్తేనే క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు ఆన్లైన్..

గత అర్ధరాత్రి నుండి మీసేవ లో అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్..

క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ పేమెంట్ చేస్తేనే దరఖాస్తులు ఆన్లైన్లో చేస్తామంటున్న మీసేవ వారు..కొత్త రూల్స్ తో అనేక ఇబ్బందులకు గురవుతున్న సామాన్యులు..గతంలో మాదిరిగా సులువైన పద్ధతిలోనే మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజల వైపు నుండి డిమాండ్..తక్షణమే అధికారులు స్పందించాలని లేనిపక్షంలో నిరక్షరాసులు, సామాన్యులు కనీసం ఫోన్ లేనివారు, ఇబ్బంది పడే అవకాశం ఉందని వాపోతున్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరుతున్న ప్రజలు..

## నెలరోజుల్లోనే హామీలు సాకారం చేస్తున్న సీఎం చంద్రబాబు: పెంచిన మొత్తంతో కలిపి పింఛన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి




అక్షర విజేత చిలకలూరిపేట

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోపే అమలు చేసి చూపిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. సంక్షేమశకానికి నాంది పలికిన రోజుగా జులై-1 రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతుందని అన్నారు. పేదరికం నిర్మూలన, ప్రతిఒక్కరు ఆత్మగౌరవంతో జీవించే దిశగా ఈరోజు రాష్ట్రం కొత్త ప్రయాణం మొదలైందని తెలిపారు. సోమవారం చిలకలూరిపేట 7, 9 వార్డుల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. లబ్ధిదారులందరికీ పెంచిన రూ. 1000, గడిచిన 3నెలల మొత్తం కలిపి ఒకేసారి రూ.7 వేలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో ప్రజలకు పండగ, స్వాతంత్ర్యం వచ్చినట్లు, కష్టాల నుంచి బయటపడ్డట్లు భావిస్తున్నారన్నా రు. అవ్వాతా తల కళ్లల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ఆ దిశగానే ఇచ్చి న హామీలు అమలుకు 5ఏళ్లు తీసుకోకుండా నెలలోనే నిజం చేసి చూపించామన్నారు. ఆర్థిక ఇబ్బందులు న్నా వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు చిరునవ్వులు చిందించడానికి చర్యలు చేపట్టామన్నారు ప్రత్తిపాటి. సుమారు రూ.4,200 కోట్లతో పేదలకు పింఛన్ల అందిస్తున్న శుభతరుణాన ఎవరి ముఖం చూసినా ఆనందం, నవ్వులే కనిపిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. 2 లక్షలమంది సిబ్బంది ఉంటే పింఛన్లు పంపిణీ చేయడానికి వాలంటీర్లు అంటూ కుంటిసాకు చెప్పి ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం 34 మంది ప్రాణాలు బలిగొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై రాష్ట్రంలో వారి పేరు చెప్పకుండా ఉంటేనే మంచిదన్నారు. త్వరలో వైకాపా కనుమరుగైనా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. వారి అయిదేళ్ళ అరాచక పాలనలో ఎవరూ గౌరవంతో బతికే పరిస్థి తి లేకుండా చేయడంతోనే విముక్తి కోసం ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పారన్నారు ప్రత్తిపాటి. రాష్ట్రవ్యాప్తంగా 65.18 లక్షలమందికి పండగ వాతావరణంలో పంపిణీ చేస్తున్న పింఛన్లు రూ.4 వేలులో రూ.2900 తెలుగుదేశం, చంద్రబాబు చేతుల మీదుగానే పెంచడం చరిత్రగా అభివర్ణించారాయన. అదీ తెలుగుదేశం పార్టీ గొప్పతనం, పేదవాడిని ఆదుకునే మంచి మనసున్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని, సంపదను పెంచాలని.. దాన్ని పేదలకు అందే విధంగా చేయడమే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలన్న, అమరావతి, పోలవరం పూర్తి కావాలన్న, పేదల కళ్లల్లో ఆనందం చూడాలన్న తెలుగుదేశంతోనే సాధ్యమని ప్రజలంతా భావిస్తున్నట్లు తెలిపారు ప్రత్తిపాటి. చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లతో ముందుకు పోవడం, పేదవాడి కళ్లల్లో ఆనందం చూడటమే ఈ ప్రభుత్వం లక్ష్యమన్నారు.

## గోదావరికి జలకళ.... భక్తుల పూజలు

### శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతుల్లో సంబరం



అక్షర విజేత కామరెడ్డి బ్యూరో చీఫ్

గోదావరి ఎగువ బాగాన మహారాష్ట్ర ప్రాంతంలో నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు నుంచి త్రీ సభ్య కమిటీ మేరకు ప్రతి ఏటా జూలై 1వ తేదీన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు విడుదల చేసి గోదావరి లోకి నీటిని విడుదల చేయాలి. దీంట్లో భాగంగా సోమవారం ఇరిగేషన్ అధికారులు బాబ్లీ గేట్లను లేపి నీటిని గోదావరి నదిలోకి విడుదల చేయడంతో, నిజామాబాద్ జిల్లా కందకుర్తి బ్రిడ్జి వద్ద ఉన్న త్రివేణి సంగమం కు గోదావరి జలాలు చేరుకున్నాయి . నిన్న మొన్నటి వరకు ఎడారిగా ఉన్న గోదావరి నేడు బాబ్లీ నీటితో జలకల కనిపిస్తుంది.

మొట్టమొదటిసారిగా గోదావరిలోకి నీళ్లు రావడంతో కందకుర్తి మండలానికి చెందిన భక్తులు గోదావరి గట్టుకు వెళ్లి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్నారు. కుంకుమ పసుపు, కొబ్బరికాయలు సమర్పిస్తున్నారు. మరి కొంతమంది తెప్పలు విడిచి మొక్కులు మొక్కుకుంటున్నారు . గంగమ్మ తల్లి తమ్మని చల్లగా చూడాలంటూ గోదావరి అమ్మవారికి భక్తులు మొక్కుకుంటున్నారు. గోదావరి లోకి జలాలు రావడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు నీటి డోకా లేకుండా ఉంది. వానకాలం సీజన్ కు సరిపోయేంత నీళ్లు రావడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న ఆయకట్టు రైతులు సంబరపడిపోతున్నారు. నిన్నటి మొన్నటి వరకు బీడుగా పెట్టుకున్న భూములు ప్రస్తుతం పంట సాగులో అన్నదాతలు బిజీ బిజీగా గడపనున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్లకి సన్మానం చేయడం జరిగినది.








అక్షరవిజేత, దేవరకొండ టౌన్

ప్రభుత్వ హాస్పటల్ ఎండీ డాక్టర్ రాములయ్య, డాక్టర్ కృష్ణ, డాక్టర్ రంజిత్, డాక్టర్ రవి, డాక్టర్ మానస, డాక్టర్ శంకర్, 9 మంది డాక్టర్లకి సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా స్థానిక ప్రముఖ వైద్యశాలలో లయన్ డాక్టర్స్ కి సన్మానం జరిగినది. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ లయన్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ లయన్ తేజస్విని, సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సహస్ర ప్రెసిడెంట్ సిరందాసు శివపార్వతి, ట్రెజరర్ మిరియాల మధుబాల, పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి, టిసి చెరుపల్లి జయలక్ష్మి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వనం మడమ్మ, శ్రీరామ్ సుభాషిని, డిసి పగిడిమర్రి శ్రీనయ్య, చీరల వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు, జెడ్ సి వనం బిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత... గోదావరిలోకి జలాలు..







అక్షర విజేత కామరెడ్డి బ్యూరో చీఫ్

ప్రాజెక్టు గేట్లు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జులై 1 నుంచి అక్టోబర్ 28వ తేదీ వరకు ఎత్తి ఉంచాల్సి ఉంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం జులై 1వ తేదీన త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో బాబ్లీ ప్రాజెక్టు గేట్లు తెరిచారు . ఈ గేట్లు తెరిచి ఉంచడంతో వర్షాకాలం సీజన్ లో కురిసిన వర్షం నీరు, లోబాబ్లీ దిగువన వున్న శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ లోకి నేరుగా వచ్చి చేరుతోంది.ఈ సందర్భంగా ఎస్సారెస్పీ అధికారులు సోమవారం ఉదయం నుంచి బాబ్లీ గేట్లు ఎత్తి గోదావరిలోకి నీటిని వదిలారు.. బాబ్లీ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 2.74 టీఎంసీలు కాగా శనివారం సాయంత్రానికి 0.2 టీఎంసీల నీటి నిలువ ఉందని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ లో 1059.30 అడుగులు 9.905 టీఎంసీల నీటి నిల్వ వుంది. ఈ సీజన్ లో వర్షాలతో 3.550 టీఎంసీ వర్షం నీరు వచ్చి చేరిందని ఎస్సారెస్పీ అధికారులు తెలిపారు.

## గణపవరం గ్రామంలోఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ







అక్షర విజేత గణపవరం

చిలకలూరిపేట :రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో భాగంగా చిలకలూరిపేట శాసనసభ్యులు మాజీమంత్రివర్యులు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన సచివాలయ సిబ్బందితోపాటు మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు. గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు. కెల్లంపల్లి అచ్చయ్య గ్రామ టిడిపి నాయకులు జంపాని శ్రీనివాసరావు జంపానివెంకటేశ్వర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్ రూ.7,000, వికలాంగుల 6000 పింఛను మొత్తాన్ని అర్హులకు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, చిలకలూరిపేట నియోజకవర్గ శాసన సభ్యులు మాజీమంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి గణపవరం గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 10 వ వార్డులో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ...






అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట :10 వ వార్డులోని 160,164 బూత్ పరిధిలో ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాసానుసారం. చంద్రబాబు ప్రభుత్వం లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ 4000 రూపాయలు తో పాటు మూడు నెలలకు కలిపి 3000 రూపాయలు వెరసి మొత్తం 7000 రూపాయలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధి దారులకు సచివాలయం ఉద్యోగులతో కలిసి అందివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో 10 వ వార్డు తెలుగుదేశం జన సైనా నాయకులు పాల్గోన్నారు

## గ్యాంగ్ రేప్ చేస్తే మరణశిక్ష?

అక్షర విజేత నేలకొండపల్లి

కేంద్రం తెచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు నేటి నుంచి అమలు కానున్నాయి.ఈ కొత్త చట్టాల ప్రకారం కొన్ని కేసుల్లో శిక్షలు కఠినం అవుతాయి. చిన్నారులపై సామూహిక అత్యాచారం చేసిన వారికి మరణ శిక్ష లేదా యావజ్జీవ శిక్ష పడనుంది.ఈ కొత్త చట్టాల ప్రకారం క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి.తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి.

## స్పీడ్ సైక్లినింగ్ పోటీలు



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలంలోని తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అకాడమీ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ నందకిషోర్ గోకుల్, సైకిలింగ్ కోచ్ విజయభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల1న కృష్ణ మాగనూరు మండలాల బాలురకు మాగనూర్ మండల కేంద్రం నుండి కున్సి గ్రామం వరకు , 5 కిలోమీటర్ల రోడ్ స్పీడ్ సైకిలింగ్ పోటీలను 12 నుండి 15 సంవత్సరాల మధ్య గల బాలురకు నిర్వహించడం జరిగింది అని ఈ సైకలింగ్ పోటీలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించి, సైకిల్ తొక్కడం అందరిని సంతోష పరచడము జరిగింది అని ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంత పీఈటి బి.గోపాలము ఆధ్వర్యంలో క్రీడల్లో రాణించి, జాతీయస్థాయికి ఎదగాలని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ సైకిల్ పోటీలలో దర్శన్, ఆకాష్, రాకేష్, అక్బర్, గణేష్ ,సందీప్ గౌడ్ రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికయ్యారని బి గోపాలం తెలిపారు. వీరు బోనఫైడ్, ఆధార్ కార్డుతో ఈ నెల మూడు, నాలుగు తేదీలలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో గల సైకిలింగ్ అకాడమీలో జరుగు పోటీలలో పాల్గొంటారని ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గడపగడపకి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు



అక్షర విజేత జీలుగుమిల్లి

మొదటి తారీకు కావడం తో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రివర్యులు శ్రీ చంద్రబాబు ఆదేశాలతో... జీలుగుమిల్లి మండలం లో పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు గడప గడపకి పింఛన్ పంపిణి కార్యకమానికి నేరుగా పాల్గొని పింఛన్ పంపిణి చేశారు ...

కార్యక్రమం లో జనసేన జిల్లా కార్యదర్శి గడమనుగు రవి కుమార్ , ఎంపీడీఓ మంగతాయరు , సెక్రెటరీస్,సచివాలయం సిబ్బంది, మరియు %చీణూ% కూటమి మండల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఘనంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,పోస్టల్ డే






అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,పోస్టల్ డే లను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులను డివైసిఎంఓ ఉష ఆధ్యర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.పోస్టల్ డే సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫిస్ లోని సిబ్బందిని శాలువాలతో సన్మానించి వారికి పోస్టల్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల రాజేష్ కన్న,కార్యదర్శి పాకల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి ఆడెపు లక్ష్మణ్,జెడ్ సి మంద వేణుగోపాల్, వేముల వెంకటేశం, ఎముల దేవేందర్ రెడ్డి,మార్కెటింగ్ చైర్మన్ పరికిపండ్ల రాజు,గోక శ్రీనివాస్,శఠగోపం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రజావాణి కి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 178 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి లో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో 178 అర్జీలకు గాను ధరణి, రెవిన్యూ శాఖ కు సంబంధించిన రాగా, పెన్షన్ , భూ సర్వే , శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు పంపి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ఆర్ డి ఓ వాసు చంద్ర, జడ్ పి సి ఇ ఓ సుదీర్ కుమార్ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాందాస్ గౌడ్



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో చాట్లపల్లి మల్లేశం (58) కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గత 10 రోజుల క్రితం మరణించాడు.విషయం తెలుసుకున్న వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,గ్రామ రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు చాట్ల పల్లి బాల్ నర్సయ్య,కొండ గాలేష్,నాయకులు ర్యాకం యాదగిరి,లక్ష్మయ్య,యువకులు మల్లేష్,కృష్ణ తదితరులు ఉన్నారు.

## డెంగ్యూ వ్యతిరేక మహోత్సవం లో పాల్గొన్న చిర్రి బాలరాజు

అక్షర విజేత జిలుగుమిల్లి

ఏలూరు జిల్లాజీలుగుమిల్లి మండలం లో %ూఎజ% కేంద్రం లో

1)డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం..

2) అతిసారా వ్యాధి నుండి పిల్లల్ని రక్షించండి... కార్యక్రమం లో పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు పాల్గొని..రిబ్బన్ కట్ చేసి... చిన్న పిల్లలకు బ్రేడ్లు, ఫ్రూట్స్ అందజేశారు... ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటువంటి కార్యకమాలు ఏజెన్సీ ప్రాంతం లో విస్తృతం చేస్తూ అవగాహనా కల్పించాలి... మరియు వర్షకాలం సమిపించింది కాబట్టి, డెంగ్యూ, విష జ్వరాలు పట్లా వైద్య సిబ్బంది అప్రమత్తం గా ఉంటూ ప్రతి గ్రామం శానిటైజషన్ చేస్తూ రక్షణ కవచం గా పనిచేయాలని ఆదేశించారు... ఏవిధమైన ఇబ్బంది వచ్చినా నేరుగా ఎమ్మెల్యే కి తెలుపమన్నారు... ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ , మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము , ఎంపీడీఓ మంగతాయారు ,%ణవీనూ ణతీ%. సురేష్ ,%ణతీ%. గాయత్రి , %ణతీ%. హదిది , %ూ.ూ% పి. పెద్ది రాజు , వైద్య సిబ్బంది, %చీణూ% మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 2,2024

## భూంపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. హరీష్ గౌడ్



అక్షర విజేత సిద్దిపేట
భూంపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా సోమవారం రోజు పదవీ బాధ్యతలు చేపట్టిన వి. హరీష్ గౌడ్, సోమవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్. కలసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ని కలిసి పూల మొక్కను అందజేశారు.

## పసుమర్రు గ్రామంలోఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ



అక్షర విజేత పసుమర్రు
చిలకలూరిపేట :రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో భాగంగాపేట శాసనసభ్యులుమాజీమంత్రివర్యులు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మండలం పసుమర్రు గ్రామంలో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన సచివాలయ సిబ్బందితోపాటు తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి గరికపాటి ఆదిత్య, దొడ్డ చైతన్య, యూనిట్ ఇంచార్జి బాచిన శరత్,పల్నాడు జిల్లా %ాజ% సెల్ సెక్రెటరీ కోట సుదర్శన్,16వ వార్డ్ ఇంచార్జి, 126 బూత్ కన్వీనర్ మర్రి శ్రీనివాసరావు,నల్లబోలు రమేష్,గొట్టిపాటి వాసుదేవ్,తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు రాము,కొడవలి శ్రీను,జనసేన పార్టీ చిలకలూరిపేట మండల ప్రెసిడెంట్ ఖాదర్ బాషా,గాడిపూడి రాయుడు,దొడ్డ వేణు,సాయిబాబు,గడ్డం రఫీ,రుస్తుమ్ మస్తాన్వలి, నాగూర్ వలి, జానీ బాషా,బోల్లేపల్లి రాంబాబు మేడికొండ శివ, గుదే సుబ్బారావు, గుదే రామాంజనేయులు,దేవరకొండ బుజ్జి, శ్రీను, మున్నా బీజేపీ నాయకులు పోతురాజు మరియు గ్రామ టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్ రూ.7,000, వికలాంగుల 6000 పింఛను మొత్తాన్ని అర్హులకు అందజేశారు. ,జనసేన పార్టీ చిలకలూరిపేట మండల ప్రెసిడెంట్ ఖాదర్ బాషా,గాడిపూడి రాయుడు,దొడ్డ వేణు,సాయిబాబు,గడ్డం రఫీ,రుస్తుమ్ మస్తాన్వలి, నాగూర్ వలి, జానీ బాషా,బోల్లేపల్లి రాంబాబు మేడికొండ శివ, గుదే సుబ్బారావు, గుదే రామాంజనేయులు,దేవరకొండ బుజ్జి, శ్రీను, మున్నా బీజేపీ నాయకులు పోతురాజు మరియు గ్రామ టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్ రూ.7,000, వికలాంగుల 6000 పింఛను మొత్తాన్ని అర్హులకు అందజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, చిలకలూరిపేట నియోజకవర్గ శాసన సభ్యులు మాజీమంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి పసుమర్రు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మండలం పరిషత్ సర్వ సభ సమావేశంలో హాజరైన ఎమ్మెల్యే .






అక్షర విజేత గద్వాల్ జులై 1/
ఎంపిటిసి సభ్యులకు పదవి కాలం పూర్తయ్య సందర్భంగా సన్మానించిన ఎమ్మెల్యే . ...
గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మరియు పదవి వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యను.
ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను 5వ సంవత్సరం పదవి పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ...
తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు టాక్టర్ ను కేటాయించడం జరిగింది. ప్రతి ఒక్కరు గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశానవాటికలో, తడి చెత్త పొడి చెత్త, హరిత హారం లో భాగంగా మొక్కలు నాటడం వాటిని సంరక్షించాలని అని తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ని నేతృతంలో పార్టీలకతీతంగా అన్ని గ్రామపంచాయతీ లో అభివృద్ధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అమలు చేసి కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం తరఫున అన్ని గ్రామాలలో అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.
70 ఏళ్లలో సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్లలో కెసిఆర్ పాలనలో సాధ్యం కావడం జరిగింది. గతంలో గట్టు మండలం అన్ని రంగాలలో వెనుక పడే ఉండేది. పదేళ్లలో గట్టు మండలం విద్యా వైద్య, రంగాలతో పాటు అన్ని రంగాల్లో కూడా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలతో అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని అని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధి ఎంపీపీ సర్పంచ్ , ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ, అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని ఎప్పుడే గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి అభివృద్ధి చేసుకోవడం జరిగింది.ఎంపీపీ మాట్లాడుతూ..... ప్రజలు నమ్మకం ఉంచి నాకు ఎంపీటీసీగా గెలిపించి ఎమ్మెల్యే సహకారంతో ఎంపీపీగా ఎన్నిక అయినప్పటి నుండి మండల అభివృద్ధికి ప్రతి గ్రామంలోని అభివృద్ధికి నా వంతుగా మరియు ప్రభుత్వం ఎమ్మెల్యే సహకారంతో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు తోపాటు విద్యా వైద్య పైన ప్రత్యేక దృష్టి తో ఎమ్మెల్యే చొరవతో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసుకోవడం జరిగింది.
మండల అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులకు అన్ని వేళలో సహా సహకారాలు అందిస్తూ మండల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో అక్షరాస్యతలో గట్టు మండలం చివరి స్థానంలో ఉండేది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి సీఎం కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే సహకారంతో గట్టు మండలంలో అక్షరాస్యత శాతం పెంచుకోవడం జరిగింది మండలంలో గురుకుల పాఠశాల కళాశాల డిగ్రీ కళాశాల సైన్స్ ల్యాబ్ ఇలా అన్ని విధాలుగా విద్యాపరంగా అభివృద్ధి చేసుకోవడం జరిగింది. ఇటీవలే ప్రభుత్వ పోలీస్ ఉద్యోగాలలో మండలం నుండి దాదాపుగా పదిమంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఇలా అన్ని విధాలుగా మండలంలో అభివృద్ధి సాధ్యం కావడం జరిగిందని పేర్కొన్నారు.
భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులకు కూడా అధికారులు ఇదే విధంగా సహాయ సహకారాలు అందిస్తూ పరిపాలన సులభమైన పరిపాలన ప్రజలకు అందించాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.
జెడ్పిటిసి సభ్యురాలు మాట్లాడుతూ .....
తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పది సంవత్సరాలు గట్టు మండల ప్రజలు నన్ను జడ్పిటిసిగా ఎన్నుకోవడం జరిగింది. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మండలంలో జెడ్పిటిసి గా ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే సహకారంతో గెలుపొందడం జరిగిందని.
నన్ను గెలిపించిన ప్రజలందరికీ మేలు చేయాలని ఎమ్మెల్యే సహకారంతో జడ్పీ నిధులతో గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ఏర్పాటు చేసే విధంగా గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బంది రాకుండా కాపాడుకోవడం జరిగింది.
అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, %ూాజూ% ఛైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ సభ్యులు,ఎమ్మార్వో, ఎంపీడీవో, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి , గట్టు మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు గద్వాల తిమ్మప్ప అలీ, బజారి, రాము అంగడి బసవరాజ్, గోవిందు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం కి ప్రయత్నించిన రైతు

అక్షర విజేత గద్వాల్ జులై 1/జిల్లా కేంద్రం గద్వాల్ జిల్లా కలక్టర్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వినతులు తీసుకుంటున్న సందర్భంలో ఐజా మండలము, గుడి దొడ్డి గ్రామానికి చెందిన రైతు పరశురాముడు తన భూమిని ఇతరులు కబ్జా చేశారని కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం ప్రయత్న%శీ% చేస్తుండగా పోలీసులు గమనించి రైతు పరశురాముడు ను హాస్పిటల్ కు తరలించారు. పరశు రాముడుకు సంబంధించిన ఐదు ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేయడంతో, పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతు

## మాగనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

అక్షర విజేత కృష్ణ
జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ %ఖూా% గారు మాగనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. నూతన చట్టాలు అమల్లోకి వచ్చినంత గా ప్రతి ఒక్కరు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. %ూా జూాం% ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్లైన్లో నమోదు చేయాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కర్ణాటక బార్డర్ లో ఉన్నందున న దొంగతనాలు జరిగే అవకాశం ముందును నిరంతరం నిగా ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాలు తనిఖీలలో సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని, గ్రామాలలో సీసీ కెమెరాలు సైబర్ నేరాల పైన ట్రాఫిక్ నిబంధనల పైన ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై %వీణ% అబ్దుల్ ఖాదర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ప్రజావాణి కార్యక్రమంలో 58 ఫిర్యాదులు

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 58 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న

## కౌన్సిలర్ నరహరి గౌడ్



అక్షర విజేత గద్వాల్ జులై 1/
వార్డులో సూచి, శుభ్రత, పరిశుభ్రతఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ నరహరి గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం గద్వాలలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీ 18 వ వార్డులో అక్కడక్కడ పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించడంతో పాటు మురుగుకాలువలను కౌన్సిలర్ పారిశుద్ధ్య సిబ్బందిచే తొలగింప చేయించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి చెందకుండా ఇంటి చుట్టుపక్కల ఎక్కడ కూడా నీరు నిలువ లేకుండా, చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండగా చెత్త ఆటో లోనే వేయాలి తగు చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు. వార్డులో సమస్యలు ఏమైనా ఉంటే కౌన్సిలర్ దృష్టికి తీసుకువస్తే అవి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# మొబైల్ ఫోన్స్ అందజేత



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : నగరంలోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫోన్ లను సీఐఈఆర్ పోర్టల్ లో నమోదు చేసి ట్రాక్ చేయగా సోమవారం 13 సెల్ ఫోన్ లను గుర్తించి సంబంధించిన వారికి అప్పగించడం జరిగిందని ఆ టౌన్ ఎస్.హెచ్.ఓ ప్రవీణ్ తెలిపారు. ఈ 13 సెల్ ఫోన్ లను గుర్తించడంలో ప్రతిభ కనబర్చిన డబ్ల్యుపిసి సుమలత ను టౌన్ సిఐ అభినందించారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణి...

# ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవ రెడ్డి..



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్ మండలంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు   శంకరంపేట్, మాడిశేట్ పల్లి, దానంపల్లి, రామోజీపల్లి, టెంకటి, కొత్తపేట, గోపని వెంకటపూర్, లక్షమ పూర్, విరోజోపల్లి, చిలపల్లి, కొలపల్లి, మల్కాపూర్, గోటిముకుల, మూసాపేట్, వివిధ గ్రామాల లబ్ది దారులకు చెక్కులు పంపిణి చేసారు మండలంలో గల సమస్యలు అడిగి తెలుసుకున్నారు మరియు పెండింగ్ లో ఉన్న కల్యాణ లక్ష్మి చెక్కులు నాదగ్గర కు తీసుకొని రావాలని తెలిపారు గత ప్రభుత్వం ఒంటెదు ధోరణి చేసిందని కల్యాణ లక్ష్మి దాదాపు 8 సంవత్సరాలనుండి ఆపినారు అని మండల నాయకులు తెలిపారు కావున పాత ఫైల్ తీస్కొని రావాలని తప్పక నాయ్యం చేస్తాను అని తెలిపారు లబ్ది దారులకు తప్పకుండా నాయ్యం చేస్తానని హామీ ఇచ్చారు ధరణి సమస్యలు కూడా పరిష్కారం చేయాలనీ తహసీల్దార్ ను తెలిపారు పేద భూములను అన్యాయంగా పట్టా చేసుకున్న వారు వెంటనే తిరిగి పేదలకు నాయ్యం చేస్తాను అని తెలిపారు మండలం లో కొత్తగా ఇండ్ల నిరమానం కింద ప్రభుత్వం భూమిలో 500 ఇండ్లు కు స్థలం పారశీలన చేయాలనీ కోరినారు మరియు 29 మంది లబ్ది దారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణి చేసినారు వారితో పాటు మండలం నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీ లు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# వేద స్కూల్లో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట స్థానిక వేదా స్కూల్  నందు 1 -7 -24 అనగా సోమవారం నాడు జాతీయ వైద్యుల దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప  విద్యార్థుల ఉద్దేశించి వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైనది ,దైవ దత్తమైనది అన్నారు. వైద్యులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రోగులలో రక్షిస్తారు. అందుకే వైద్యో  నారాయణో హరి అన్న వేదోక్తి  అక్షర సత్యం అన్నారు. అలాగే పాఠశాల అకడమిక్  డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి  వైద్యుల గొప్పతనాన్ని వివరిస్తూ మన భారత దేశ వైద్యుడు బిసి రాయి పుట్టినరోజున జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీ మన ఆరోగ్యము మన చేతుల్లోనున్నది శారీరక సమతల్యత ఆరోగ్య పరిరక్షణ అన్నారు. ప్రతి మనిషి జీవితంలో రక్తపోటు 120/80 ,పల్స్ 70 - 100 ,ఉష్ణోగ్రత 36 .8 ౨37, శ్వాసక్రియ 12 -16  హిమోగ్లోబిన్ పురుషులు 13.50- 18 ఆడవారు 11: 50 -16  కొలెస్ట్రాల్  130-200, రక్తం  ఐదు లేద ఆరు లీటర్లు  చక్కెర  70 - 115, ప్లేట్లెట్స్  1, 50, 000 నుండి 4 లక్షల వరకు  ,విటమిన్ బి12  200-900%జూస్త్ర ఎశ్రీ%, క్యాల్షియం 8. 6 నుండి 10. 3 మిల్లీగ్రామ్ నీరు ఎక్కువగా తీసుకోవాలి దాహం అనిపించినా కనిపించకపోయినా నీరు ఎక్కువగా తాగడం సర్వ వ్యాధులను దూరం అవుతాం, అలాగే నడక ఆరోగ్యానికి తొలిమెట్టు లాంటిదని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ త్రైయిషా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వైద్య విధానములో ముఖ్యంగా మూడు రకాలు ఉన్నాయని అల్లోపతి హోమియోపతి, ఆయుర్వేద  అనేవి వైద్య  విధానాల్లో కూడా మార్పులు ఉన్నాయి. వివిధ రకాల వ్యాధుల స్పెషలిస్టు సైక్రియాటిస్ట్ మానసిక వైద్యం,  డెర్మటాలజిస్ట్ చర్మవ్యాధులు, యూరాలజిస్ట్ నరాల వైద్యం, కార్డియాలజిస్ట్ గుండె జబ్బులు నెఫ్రాలజిస్ట్ కిడ్నీ వ్యాధులు ఇలా వ్యాధులను బట్టి చికిత్స విధానం ఉంటాయని తెలియజేశారు,పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ ,ఇంచార్జి టీనా ,కోఆర్డినేటర్ జోసెఫ్ ,వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయ బృందం  విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది: ఎస్పీ..



అక్షర విజేత గద్వాల్ జులై 1/
జోగులాంబ గద్వాల జిల్లా  జిల్లా పోలీస్  కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన 16  అర్జిలను  జిల్లా  ఎస్పీ స్వీకరించారు.  ఈ సందర్భంగా  ఎస్పీ  ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల  అధికారులతో మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి  బాధితులకు అండగా ఉంటూ  ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా  ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు.  పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా  ఎస్పీ   ఆదేశించారు.

బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని   ఎస్పీ   అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా  ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా  ఎస్పీ   ఆదేశించారు.

బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని   ఎస్పీ   అధికారులను ఆదేశించారు.

వచ్చిన పిర్యదులలో
భూమి ఆక్రమణకు సంబందించి -8 పిర్యాదులు.
ఇంటిని ఇతరులు ఆక్రమించడం గురించి - 3 పిర్యాదులు.
పంటను ధ్వంసం చేయడం గురించి - 01 పిర్యాదు.
ఇంటి ప్రక్కను ప్లాట్ లో మురుగు నీరు నింపడం గురించి - 01 ఫిర్యాదు.
వడ్డేపల్లి లోని 3 వ వార్డు లో ప్లాట్లు వేసుకొని వేసిన వెంచర్ లో వసతులు కల్పించక పోవడం గురించి - 1 పిర్యాదు.
ఇతర అంశాలకు సంబంధించి -02 పిర్యాదులు రావడం జరిగింది.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ శంకర్ నాయక్ కు జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన సంఘం నాయుకులు



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన లక్ష్మీ విజయ హాస్పిటల్ డాక్టర్ శంకర్ నాయక్ కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపినారు. వైద్య వృత్తి అనేది మానవ  జీవనశైలికి ఎంతో ప్రాముఖ్యమైనది డాక్టర్ అంటే దైవంతో  సమానం మారుమూల గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తూ తక్కువ ఫీజు  తో మంచి వైద్యం అందిస్తున్న అందుకు డాక్టర్ శంకర్ ధర్మపత్ని డాక్టర్ విజయకు శుభాకాంక్షలు తెలిపారు.  ఇదే స్ఫూర్తితో అందరికీ  మంచి వైద్యం అందిస్తూ అన్ని వర్గాల ప్రజలు మెప్పు పొందాలని కోరారు.  ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త  డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి,ముసిని సత్యం,  చిత్రం ఏసోబు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 130 ఫిర్యాదులు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ తరుణ్ చక్రవర్తిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.  కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 58 ఫిర్యాదులు



అక్షర విజేత సిద్దిపేట
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని  జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి  సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్  స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్  మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 58 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ  జిల్లా అధికారులు తదితరులు  పాల్గొన్నారు.

# గ్రామ గ్రామన జులై 4 న దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించాలి



అక్షర విజేత జనగామ ప్రతినిధి:
సోమవారం రోజునతెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమీటి, జనగామ జిల్లా కేంద్రంలోని బీరప్ప గుడి అవర్ణాలో జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య, అన్న దొడ్డి మల్లయ్య లు భూమి కోసం భూక్తి కోసం వెట్టి సాకిరీ విముక్తికోసం గ్రామ గ్రామన ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్నా క్రమంలో దేవరుప్పుల మండలంలోని కడవేండి గ్రామంలో గొర్రెల కాపరి కుటుంబంలో జన్మ%శీ%చి దేశానికే ఆదర్శంగా నిలిచి ప్రజల సమస్యలు పరిష్కారం కోసం అని కమ్యూనిస్ట్ లతో కుడి పోరాటం చేస్తున్నా క్రమంలో కడవేండి గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న వారి పైన దొరల గుండాల చేతిలో కాల్పులో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 1946 లో మరణించినప్పటి నుండి గొల్లకురుమలు దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించడం జరుగుతుంది, అందులో భాగంగా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది కావున ప్రతి గ్రామంలోఈనెల జులై 4 న గురువారం రోజున దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించాలని జిఎం పి ఎస్ ల్లా అధ్యక్షకార్యదర్శులు పిలపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండ వెంకటయ్య, మేకల మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు,జనగాం టౌన్ అధ్యక్షులు ఉలిగిల్లా చంద్రయ్య ఇంటే శ్రీనివాస్, బొల్లరాజు, కేమీడి ఉపేందర్, రెవిల్లి రాంచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర అపర్ణకు పి. హెచ్. డి. పట్టా ప్రకటించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం



అక్షరవిజేత,జనగామ ప్రతినిధి:
జనగామ మండలం ఓబుల కేశవాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బుర్ర శంకరయ్య గౌడ్ లక్ష్మీ దంపతుల పుత్రిక బుర్ర అపర్ణ పి హెచ్ డి పట్టభద్రురాలు అయింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఆమె సమర్పించిన ఫిజిక్స్ విభాగం పరిశోధన అంశం పై పి. హెచ్ డి. అవార్డు ను ఉస్మానియ విశ్వ విద్యాలయం ఎగ్జామినేషన్ అదనపు కంట్రోలర్ ప్రకటించారు. అపర్ణ గురువు ఉస్మానియ విశ్వ విద్యాలయం ఫిజిక్స్ ప్రొఫెసర్ డా. కలీం అహ్మద్ జలీలి మార్గదర్శనం లో "ఎలక్ట్రికల్ అండ్ మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ ఎన్ ఐ – ఎం జి – జి డి అండ్ కో – జడ్ ఎన్ – జిడి నానో ఫెర్రిటీస్" అంశం పై పరిశోధన గ్రంథం సమర్పించారు. సాధారణ విద్యార్థులు పి హెచ్ డి కోసం పరిశోధన చేయడం సహజం, కానీ పెళ్ళై భర్త లగ్గాల అంజనేయులు గౌడ్, రిషిత్ గౌడ్ అనే 18 నెలల కుమారుడు గల అపర్ణ చేయడం ఆమె పట్టుదలకు నిదర్శనంగా చెప్పవచ్చు.జన్మస్థలంలో పదవ తరగతి వరకు చదివిన అపర్ణ జనగామ ఏబివి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఏకశిలా డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తిచేసి నిజాం కళాశాల హైదారాబాద్ లో ఎం.ఎస్.సి. పూర్తి చేసారు.

# " రెయిన్బో స్కూల్లో డాక్టర్స్ డే సంబరాలు




అక్షర విజేత,కొండమల్లేపల్లి.
రెయిన్‌బో స్కూల్‌లో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు . విద్యార్థులు డాక్టర్ల వేషధారణలో వచ్చి కిడ్నీ, మూత్ర సంబంధ వ్యవస్థ, హృదయం, అవి ఎలా పనిచేస్తాయో గురించి వివరించారు. అలాగే, పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవాల్సిన ఆహారం, తీసుకోకూడని ఆహారం, వైద్యుల ప్రాముఖ్యత, వారి అంకితభావం మరియు కృషి గురించి కూడా వివరించారు." ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పరహీన్ సుల్తానా కరస్పాండెంట్ ఎం ఆనంద్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### 24ఏళ్ల తర్వాత నాటి ఉపాధ్యాయులతో కలిసి కలుసుకున్న పూర్వ విద్యార్థులు




అక్షరవిజేత,శేరిలింగంపల్లి :
శేరిలింగంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన 24 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ స్కూల్లో లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉపాధ్యాయులను కలుసుకొని నాటి తీపి గుర్తులను పంచుకున్నారు. ఈ సందర్భంగా 2000 సంవత్సరంలో ఉపాధ్యాయులుగా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.వారు చదువుకున్న తరగతి గదులకు వెళ్లి నాటి స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..24 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక చోట చేరడం అభినందనీయమని, అదేవిధంగా ఈ సన్మాన కార్యక్రమం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పూర్వ విద్యార్థులందరూ ముందు ముందు పలు సమాజ సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈటి లక్ష్మి , గిరిజా , వర్ణమాల టీచర్, వసంత తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖమ్మం,మహబూబాబాద్ జిల్లాల్లో రేపు మంత్రి పొంగులేటి పర్యటన

### - సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువల సందర్శన



అక్షరతెలంగాణ,ఖమ్మం :
ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ జిల్లా తోడేళ్లగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువను పరిశీలిస్తారని పేర్కొన్నారు. 10 గంటలకు ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం చేరుకొని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ ఆకేరు జలధారను సందర్శిస్తారని తెలిపారు. 11 గంటలకు దమ్మాయి గూడెంలో సొరంగ ప్రవేశ భాగాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. 11:30 గంటలకు బీరోలు కెనాల్ సొరంగ ఆడిట్ ను పరిశీలిస్తారని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి మండలం పోచారం కెనాల్ సొరంగ నిష్క్రమణ భాగాన్ని, మధ్యాహ్నం 1:30 గంటలకు నర్సింహులగూడెం గ్రావిటీ కెనాల్ ను పరిశీలిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుంచి కూసుమంచి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, నియోజకవర్గంలోని మండల అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవం...




అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :
నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలోని లిటిల్ స్టార్ స్కూల్ లో డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల నుంచి రోగులకు సేవలందిస్తున్న డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి ఎంబీబీఎస్ తీలేరు గ్రామంలో ఎం.శ్రీహరి ఆర్ఎంపీ డాక్టర్ ను పాఠశాలకు పిలిచి విద్యార్థుల చేత శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే.రామచందర్ గౌడ్ మాట్లాడుతూ మరికల్ పట్టణంలో గత 50 సంవత్సరాల నుంచి సుధాకర్ రెడ్డి డాక్టర్ రోగులకు సేవలు చేస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి మంచి డాక్టర్ గా గుర్తింపు పొందారని, అలాగే తీలేరు గ్రామంలో అత్యవసర పరిస్థితుల్లో గ్రామంలో ఉండే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఏం శ్రీహరి ఆర్ఎంపీ డాక్టర్ రోగులకు సేవలు అందించడం జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే.రామచందర్ గౌడ్, ఉపాధ్యాయులు లక్ష్మి, జ్యోతి, అనూష, ఉమా, శారద,

# మాగనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్






అక్షర విజేత కృష్ణ
జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ %ఖూా% గారు మాగనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. నూతన చట్టాలు అమల్లోకి వచ్చినంత గా ప్రతి ఒక్కరు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. %ఖూ జూాం% ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్లైన్లో నమోదు చేయాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కర్ణాటక బార్డర్ లో ఉన్నందున న దొంగతనాలు జరిగే అవకాశం ముందును నిరంతరం నిగా ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాలు తనిఖీలలో సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని, గ్రామాలలో సీసీ కెమెరాలు సైబర్ నేరాల పైన ట్రాఫిక్ నిబంధనల పైన ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై %వీణ% అబ్దుల్ ఖాదర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో ఉత్తమ రీజియన్ చైర్మన్ గా రాజశేఖర్ రెడ్డి, ద్వితీయ ఉత్తమ అధ్యక్షునిగా శ్రీభాష్యం రఘు



అక్షర విజేతజనగామ ప్రతినిధి:
సోమవారం రోజునలయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320ఎఫ్ జిల్లా లో గల 8 రీజియన్ లలో బెస్ట్ రీజియన్ చైర్మన్గా జనగామ ఆబాద్ క్లబ్ కు చెందిన లయన్ కదిరె రాజశేఖర్ రెడ్డికి అవార్డు లభించింది. ఆదివారము రాత్రి వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో జరిగిన జిల్లా అవార్డ్స్ నైట్ సభకు జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హెచ్ రాజిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి అవార్డు ప్రదానం చేశారు. 2007 లో లయన్స్ సంస్థలో చేరిన రాజశేఖర్ రెడ్డి 2013 -14 లో జనగామ ఆబాద్ క్లబ్ అధ్యక్షునిగా సేవ చేశారు. అనంతరం 2022 - 23లో జోన్ చైర్మన్ గా పనిచేసే అప్పటి జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు చే ప్రశంసలు అందుకున్నారు, ప్రస్తుతం జిల్లాలో రీజియన్ చైర్మన్ గా ప్రథమ స్థానంలో నిలిచారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు జిల్లాలో గల 90 క్లబ్ లలో సెకండ్ బెస్ట్ అవార్డు నందుకున్నారు. అన్న ప్రసాద వితరణ, మెంబెర్షిప్ గ్రోత్ లో ప్రత్యేక అవర్డులందు కోగా ఈ క్లబ్ కు చెందిన గ్లోబల్ యాక్షన్ టీం సర్వీస్ విభాగం నాయకుడు వి. ప్రసాద్ రావు, గ్లోబల్ యాక్షన్ టీం విస్తరణ విభాగం నాయకుడు ఏ. బిక్షపతి, ఇంకా ఈ క్లబ్ కోశాధికారి ప్రవీణ్, జిల్లా చైర్మన్లు పబ్బ చంద్రశేఖర్, నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్ రావు, పులుగం సురేశ్ లు కమిటెడ్ లీడర్ అవార్డు లందుకున్నారు. అవార్డులు సాధించిన నాయకులను క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి. లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు, నూతన అద్యక్షుడు డా. పి. నాగేశ్వర రావు, ఇతర సభ్యులు అభినందించారు.

అక్షర విజేత NEWS
విజేత
మంగళవారం జూలై 2,2024

## శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయ వార్శికోత్సవంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని కోటగాల్లిలో గల శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయ వార్షికోత్సవానికి సోమవారం ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. మొదట బంగారు మైసమ్మ గుడిలో ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఆలయ కమిటీతో కలిసి అమ్మవారి వెండి ఆభరణాలు ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ అమ్మవారికి సమర్పించడం జరిగింది. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమం, అలంకరణ, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఆయమ మాట్లాడుతూ కోటగల్లీ మైసమ్మ అమ్మవారి ఆశీర్వాదం నగర ప్రజలందరిపై ఉండాలని, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని, అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని, ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ను, ఆలయ కమిటీ వాసులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షులు అంతరెడ్డి దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ కన్వీనర్ సిరిగదా ధర్మపురి, శక్తి కేంద్ర ఇంచార్జి పల్నాటి కార్తీక్, వెండి ఆభరణాల దాత చింతకాయల రాజేందర, నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.


## అనుమతి లేకుండా దాబా, బెల్ట్ షాప్ నిర్వహణ

### -బీఆర్ఎస్ మైనారిటి నాయకుడి అండదండలు

### -సీపీ ఆదేశాలు బేఖతార్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సరీకి ఎదురుగా అనుమతి లేకుండా ఒక దాబాలో బెల్ట్ షాపును నిర్వహిస్తున్నారు, అయిన పోలీసులు తమకేమి పట్టనట్లు వ్యవహరించడాన్ని ప్రజలు తప్పుబడుతున్నారు. సీపీ ఆదేశాల మేరకు ప్రతి రోజు రాత్రి 10.30 గంటలకు వ్యాపారాలు బంద్ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికి ఈ దాబాలో యాథేచ్ఛగా బెల్ట్ షాపును అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారు. రాత్రి 10.30 కాగానే దాబాను మూసివేస్తున్నట్లు పోలీసులను నమ్మించి వెనుక నుంచి తమ వ్యాపారన్ని కొనసాగిస్తున్నారు. గతంలో ఈ దాబా సారంగపూర్ లో నిర్వహించగా టాస్క్ ఫోర్స్ పోలీసులతో పాటు ఎక్స్ సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి మూసివేయించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, ఒక మైనారిటీ నాయకుని అండాతో తిరిగి ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాబాను నెలకొల్పి అందులో బెల్టు షాపును నిర్వహిస్తున్నారు. దాబా నిర్వహకుడు, బీఆర్ఎస్ మైనారిటి నాయకుడు నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో పైరవిలు చేస్తు తాము మాజీ ఎమ్మెల్యే మనుషులమని పోలీసులకు చెబుతూ ఈ దాబాను నిర్వహించడం చర్చనీయంశంగా మారింది. ప్రతి పంచాయితీ, సివిల్ కేసుల్లో, ల్యాండే కేసుల్లో కలెక్టర్, కమీషనర్ ను కలసి వినతి పత్రాలు అందిస్తున్న సంఘటనలు ఉన్నాయి.



## అసత్య ప్రచారాలు మానుకోండి పార్టీ పరువు తీయకండి





అక్షరవిజేత, జనగామ ప్రతినిధి :కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, జనగామ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాళా కళ్యాణి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమికి ప్రత్యర్థులతో చేతులు కలిపి పార్టీకి ద్రోహం చేసి సొంత పార్టీని ఓడించడానికి ప్రయత్నం చేసే మీలాంటి వ్యక్తులకు అధిష్టానం ఎన్నిసార్లు హెచ్చరించినా ఎన్ని షోకాస్ నోటీసులు జారీచేసిన మీలో మార్పు రాకపోగా సొంత వాహనాలనే దగ్ధం చేసుకునే దురదృష్ట స్థాయికి దిగజారారు. చిల్లర మల్లర వ్యాఖ్యలు చేస్తూ మీకు మీరే వర్గాలుగా అభివర్ణించుకుంటూ ఎమ్మెల్యే స్థాయి నాయకులమని అనిపించుకునే ప్రయత్నం ఇకనైనా మానుకోవాలి. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రమళ్ళ సుధాకర్ గారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రత్యర్థి నాయకులతో చేతులు కలపడానికి ప్రయత్నం చేసింది నిజం కాదా. దానిమీద అధిష్టానానికి పూర్తిస్థాయిలో వివరణ ఎందుకు ఇవ్వలేకపోయారు. ఈరోజు అధిష్టానం మీరు చేసినటువంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై తుది నిర్ణయం తీసుకొని సస్పెండ్ కి గురిచేస్తారు అన్న సంగతి తెలుసుకొని ఇలాంటి స్కిట్స్ చేస్తూ ఉన్నారు. మీకు మీ వాహనాన్ని దహనం చేసిన వ్యక్తుల పైన అనుమానం ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసి తద్వారా పోలీసు వారు చేసే విచారణలో ఎవరైతే దోషులుగా నిరూపించబడతారో వారినిబట్టి మీ అభిప్రాయాన్ని వ్యక్తపరచాలి కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం వల్ల కార్యకర్తల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులలో ఐక్యత కోల్పోయే ప్రమాదం ఉంటుంది .ప్రజల్లో కూడా ఒక అనుమానాన్ని రేకెత్తించిన వారిని అవుతాము. ఇది కూడా ఒక రకంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కిందికి వస్తుంది. కాబట్టి ఒకసారి ఒక ఆరోపణ చేసేటప్పుడు సరైనటువంటి ఆధారాలతో మాట్లాడితే నాయకుడి మీద గౌరవం పెరుగుతుంది. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించే కార్యకలాపాలు మానుకోవాలని లేనియెడల త్వరలోనే సరైనటువంటి గుణపాఠం అధిష్టానం చెబుతుందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మేడ శ్రీనివాస్,సర్వల నరసింగరావు, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి,%జూఖఎం% చైర్మెన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ,నర్మెట మండల అధ్యక్షుడు రాజుపేట లక్ష్మీనారాయణ తరిగొప్పుల మండల అధ్యక్షుడు యాదగిరి గౌడ్, బొట్ల నరసింగారావు, జాఫర్ షరీఫ్,ఎంపీటీసీ మెరుగు బాల రాజ్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గాజే అనిల్,గొలుసుల దుర్గేష్ మచ్చ ప్రవీణ్ రఘుఅల్వాల రమేష్, అండాలు, మిద్దపాక సిద్దులు, కృష్ణా రెడ్డి, సందేల రాము,పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సమీక్ష సమావేశం నిర్వహించిన ఎసీపీ




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అదనపు డిజిపి మహిళా భద్రతా విభాగం షికా గోయల్ సూచనలమేరకు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఆదేశాల మేరకు సోమవారం "ఆపరేషన్ ముస్కాన్ %ఠ%' సమీక్ష సమావేశం" కార్యక్రమం జిల్లా కేంద్రంలోని పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ యందు వివిధ శాఖల ద్వారా నిజామాబాద్ అదనపు డిసిపి (అడ్మిన్) బి.కోటేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో " ఆపరేషన్ ముస్కాన్ %ఠ%" కార్యక్రమం జూలై 1 నుండి 31 వరకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన, వదిలివేయబడిన, కార్మీకులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే, అలాంటి వారి సమాచారం సేకరించి, రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించాలని, బలవంతంగా బిక్షాటన చేయించిన, వెట్టి చాకిరిచేయించిన, వారిపై తగిన క్రిమినల్ కేసులు నమోదు చేసి తగినచర్యలు తీసుకునే విదంగా ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ, నలుగురు సిబ్బందిని నియమించడం జరుగుతుందని అన్నారు. ఇందు కోసం ప్రజలు తప్పిపోయిన బాలురు, బాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం, బాలకార్మికుల గురించిన సమాచారం ఉన్నట్లయితే ఈ ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. డయల్ 100, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్ 87126-59777, నిజామాబాద్ ఇంచార్జి ఎస్ఐ 87126-59795, ఆర్మూర్ ఇంచార్జి ఎస్ఐ 94930-21372, బోధన్ ఇంచార్జి ఎస్ఐ 97050-83941 ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతయన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రాజ్, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా లేబర్ఆఫీసర్ యోహన్, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ సంపూర్ణ, డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్య నిజామాబాద్ ఇంచార్జ్ మహిళా ఆర్.ఎస్.ఐ స్రవంతి, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రాజ్, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా లేబర్ఆఫీసర్ యోహన్, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ సంపూర్ణ, డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్య నిజామాబాద్ ఇంచార్జ్ మహిళా ఆర్.ఎస్.ఐ స్రవంతి,ఆర్మూర్ ఇంచార్జీ ఎస్.ఐ హన్మాండ్లు, బోధన్ ఇంచార్జీ ఎఎస్ఐ బాబూరావ్ తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడిని అరికట్టాలి

### నోటీస్ బోర్డులో కనపడని ఫీజులు

### ప్రైవేట్ స్కూల్లో కనబడని నియమ నిబంధనలు

### కనీస మౌలిక వసతులు లేకున్నా అధిక ఫీజులు

### ముడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్న విద్యాశాఖ అధికారులకు

### ప్రైవేట్ యజమాన్యం కు బలోపేతం చేస్తున్న విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



అక్షరవిజేత మహబూబాబాద్
మహబూబాబాద్ జిల్లాల్లో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం పుస్తకాలు,ఫీజులు,యూనిఫాంలో పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారు.వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చదివించాలనే మోజుల్లో నాన్న అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు.కనీస మౌలిక వసతులు లేకున్నా అధిక ఫీజులు పాఠశాలలకు ఆట స్థలం కానీ కనీస మౌలిక వసతులు గాని లేవు.విద్యాశాఖ అధికారులు ముడుపులు తీసుకుని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి.ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు,యూనిఫామ్ పేరుతో ఈ ఏడాది గతంలో ఉన్నప్పుడు లేని విధంగా దోపిడీ చేస్తున్నారు.ఒక్కొక్క విద్యార్థినుంచి తరగతులను బట్టి6వేల నుంచి10వేల వరకు పుస్తకాల కోసం యూనిఫామ్ కు4000నుంచి 6000వసూలు చేస్తున్నారు.ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూలు చేయటం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు ప్రైవేటు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న యూనిఫాం పేరు తో దోచుకుంటున్న ప్రైవేటు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రైవేటు వ్యవస్థ ఫీజు లను,తగ్గించాలని అన్నారు.విద్యాశాఖ అధికారులు ఆదేశాలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రక్తహీనత నివారణ మాత్రల పంపిణీ పై అవగాహన సదస్సు....





మరికల్: పేట జిల్లా మరికల్ మండల వనరుల కేంద్రం వద్ద సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రక్తహీనత నివారణ మాత్రల పంపిణీ పై మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులకు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి హెచ్ సి వైద్యులు కిరిటి మరియు అరవింద్ మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థులకు వీక్లీ ఐరన్ పోలిక్ యాసిడ్ సప్లిమెంట్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలని అంశంపై అవగాహన కల్పిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పావని గారు, మండల నోడల్ ఆఫీసర్ మనోరంజని , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్ర సిబ్బంది శ్రీ ప్రవీణ్ కుమార్ గారు, హరి ప్రసాద్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 2,2024
హైదరాబాద్

# గద్వాల జిల్లా ఆసుపత్రిలో దోపిడీ, అన్యాయానికి గురవుతున్న కార్మికులు..



అక్షర విజేత గద్వాల్ జులై 1

అక్రమంగా విధులనుంచి తొలగించిన కార్మికులను వెంటనే తీసుకో వాలనికాంట్రాక్టరును రద్దు చేయాలని నిరసన ధర్నా..!

గద్వాల: ప్రభుత్వాసుపత్రుల కార్మికుల సమస్యలపై జూలై 3న హైదరాబాద్ డీఎంఈ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని, అలాగే గద్వాల ఆసుపత్రి లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ధర్నా కు అనుమతి ఇవ్వాలని కోరుతు సూపరింటెం డెంట్ కు విజ్ఞప్తి నోటీస్ ఇచ్చిన కార్మికులు..ఈసందర్బంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయుచున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు అందవలసిన జీతాలు సక్రమంగా ఇవ్వకుండా కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై కార్మికుల్ని దోచుకుంటున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు విమర్శించారు.

ప్రభుత్వాసుపత్రుల కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600/-లు కాగా పిఎఫ్ ఈఎస్ఐ కట్ అవ్వగా 13,600 రావాల్సి ఉన్నప్పటికీ కేవలం రూపాయలు 11000 మాత్రమే చెల్లిస్తున్నారని వారు ఈ సందర్భంగా విమర్శించారు.

అధికారులు జీవో ప్రకారం టెండర్ పిలిచి కార్మికుల జీతాలు సక్రమంగా అందుకున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకే జూలై మూడవ తేదీన డిఎమ్ఈ క్యాంపు ఆఫీసులో ధర్నా నిర్వహించినట్లు వారు వివరించారు.

పీఎఫ్ సక్రమంగా చెల్లించటం లేదని, కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం నాలుగు పండుగ సెలవులు, నాలుగు జాతీయ సెలవులు, 16 వరకు ఆర్జిత సెలవులు అందవలసి ఉన్నప్పటికీ ఏ ఆసుపత్రిలో కూడా కార్మికులకు సెలవులు ఇవ్వకుండా వారిని శ్రమదోపిడికి గురి చేయుచున్నారని వారు విమర్శించారు.

కాంట్రాక్టర్ల అవినీతిని అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టిందికే జూలై మూడవ తేదీన కోటి డిఎంఈ కార్యాలయంలో ధర్నా నిర్వహించనున్నట్లు వారు వివరించారు.

గత ప్రభుత్వంలో విడుదల చేసిఅమలు చేయకుండా నిర్లక్ష్యం చేసినటువంటి జీవో నెంబర్ 21ని అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, కిందిస్థాయి కార్మికుల అక్రమ తోలయింపులను అరికట్టాలని, కార్మికులపై కాంట్రాక్టర్లు, అధికారుల వేధింపుల్ని మానివేయాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి,సూపర్ వైజర్స్ బాషా, నాగరాజు, యూనియన్ రాష్ట్ర సమితి సభ్యులు చామంతి, లక్ష్మణ్, నరసింహ, కార్మికులు పరుశరామ్,సుధాకర్, ఏఐటీయూసీ నాయకులు బుల్లెట్ వెంకట్ రెడ్డి,లక్ష్మి, బాష, కన్న, వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

# మాకు ఇంటికి వెళ్లేందుకు దారి ఇవ్వాలంటూ కలెక్టర్ కువినతి పత్రం



అక్షర విజేత రామయంపేట

తమకు ఇంటికి వెళ్లేందుకు దారి ఇవ్వాలంటూ నిరుపేద మహిళ కలెక్టర్ కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం శివాయ పల్లి గ్రామానికి చెందిన సత్తెమ్మ, ఆమె కూతురు శ్రీలత 30 సంవత్సరాల క్రితం ఇంటి నిర్మాణం చేసుకున్నామని, గతంలో ఉన్న రహదారిని గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య, ఎల్లయ్య అనే వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారని, గతంలోని అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని తిరిగి రహదారి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు



# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండల కేంద్రం లో కాంగ్రెస్ నాయకులు చేసిన దుశ్చర్యకు నిరసనగా మహేశ్వరం మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ ,ఆధ్వర్యంలో అదే వేదిక దగ్గర సబితమ్మ, ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేసి,.. మహేశ్వరం గడ్డ సబితమ్మ అడ్డా అంటూ జై సబితమ్మ అనే నినాదాలతో సబితమ్మ పై ఉన్న దుష్టశక్తుల దిష్టి పోయింది అని హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ నాయకులారా ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్ నాయకులు ఉద్దేశించి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మునుగుపాటి నవీన్, సుధీర్ గౌడ్ , కాడమోని ప్రభాకర్, స్వర్ణగంటి ఆనందం,,కాకి కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు డి. కృష్ణ యాదవ్ ,మిద్దింటి సురేష్ , శ్రీ. ఎంఏ.సబీర్, ఉద్యమ నాయ,స్వర్ణగంటి సంజీవ ,ఆకుల వీరబాబు అనిల్ గౌడ్, బి. మహేందర్ ,కటికల మహేందర్ హాజీ బాబా ,డి స్వామి ,సలిం ఖాన్ ,హైమత్ గారు,విజయ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలం గ్రామంలో జనసేన టిడిపి బిజెపి కూటమి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ ....



లిఅక్షరవిజేత,భీమవరం:

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం రాయలం గ్రామంలో జనసేన టిడిపి బిజెపి ఎన్డీఏ కూటమి స్థానిక శాసన సభ్యులు పులపర్తి. రామాంజ నేయులు (అంజి బాబు) ఆదేశాలు మేరకు ఈ రోజు గ్రామంలో జనసేన టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయా అధికారులతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ఎ.న్టీ ఆ.ర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు గ్రామ ఇంచార్జ్ కోళ్ల రామచంద్ర రావు(అబ్బులు)మరియు టిడిపి మాజీ నీటి సంఘం అధ్యక్షులు కోళ్ల సీతారాం మాట్లాడుతూ ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం అనేది మొదలుపెట్టింది స్వర్గీయ నందమూరి తారక రామారావు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలలకు మూడు వేలు మరియు నెలకు 4000 చొప్పున ఈరోజు పెన్షన్ దారులకు 7000 వికలాం గులకు 6000 పూర్తి అంగ వైకల్యం కలిగిన వారికి 15000 చొప్పున పంపిణీ చేయడం జరిగింది 900 మందికి సుమారు 69 లక్షల నిధులతో పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం జన సైనికులు వీర మహిళలు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధాప్య మరియు వికలాంగు లకు పెన్షన్ మూడు వేల నుంచి నాలుగు వేలకు పెంచి మాట నిలబెట్టుకున్నారు అనంతరం ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి కూటమి గ్రామ నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# .డాక్టర్స్ డే శుభాకాంక్షలు" తెలిపిన జిల్లా ఎన్సిడి టీమ్.




అక్షర విజేత గద్వాల్ జులై 1/

గద్వాల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా డిఎంహెచ్ ఓ డాక్టర్ శశికళక మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప గారికి ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు మరియు జిల్లా ఎన్సిడి టీం " డాక్టర్స్ డే శు భాకాంక్షలు" తెలపడం జరిగింది.. ఈ సందర్భంగా సందర్భంగా మాట్లాడుతూ..డీఎమ్ హెచ్ ఓ శశికళ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం 1991 నుంచి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్ డే నిర్వహిస్తోందని పేదల వైద్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ ఫిజీషియన్, పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి జులై 1 కావడంతో ఆయన జ్ఞాపకార్థం ఈ రోజును నేషనల్ డాక్టర్స్ డేగా పాటిస్తోందని ఆమె అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీకి స్నేహితుడైన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్.. ఆయనకు వ్యక్తిగత వైద్యుడిగానూ వ్యవహరించారు. కేంద్రం ఆయన్ను 1961లో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో సత్కరించింది. వైద్య వృత్తికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకోవడంతోపాటు వృత్తి నిబద్ధత, వైద్య రంగంలో మానవతా విలువల పెంపు కోసం నేషనల్ డాక్టర్స్ దేను కేంద్రం అమలు చేస్తోందని ఆమె వివరించారు..మన సొంతవారే చెయ్యి అందించని వేల అన్ని తామై వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మన కోసం అహర్నిశలు శ్రమిస్తు" " వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు డాక్టర్లు సేవ చేస్తున్నారని తెలిపారు జోగులాంబ గద్వాల జిల్లాలో పనిచేస్తున్న అందరూ వైద్యాధికారులకు "డాక్టర్స్ డే" శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో జిల్లా డీడియం రామాంజనేయులు జిల్లా ఇన్సిడి కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్సుద్.. పాల్గొన్నారు.

# చెరువులో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తహశీల్దార్.రజనీ



అక్షర విజేత. రామయంపేట

ప్రభుత్వ అధికారుల అనుమతితో రైతులకు పొలాల్లోకి మట్టి తరలిస్తుంటే, కొందరు వ్యక్తులు తమను డబ్బులు డిమాండ్ చేశారని, ఇవ్వకపోవడంతో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఎమ్మెల్యే పేరు వాడుకుంటున్నారు అంటూ ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగారెడ్డి అనే రైతు తన పొలంలోకి నల్లమట్టిని తరలించడం కోసం అధికారుల నుండి అనుమతులు తీసుకున్నారని, అధికారుల అనుమతితో తాము నల్ల మట్టిని తరలిస్తే బఫ్ఫర్ జోన్ లో మట్టిపోస్తున్నారంటూ ప్రచారాలు చేస్తూ తమను ఇబ్బంది పెట్టారని డబ్బులు ఇవ్వకపోవడంతోనే తమ పేరు బద్దం చేస్తున్నారని ఆరోపించారు. తాము ఎమ్మెల్యే పేరు ఎక్కడ వాడుకోలేదని, తాము చట్టబద్ధంగా అధికారులకు దరఖాస్తు చేసి అనుమతులు తీసుకున్నామని వారు తెలిపారు. కొంతమంది చెరువులను కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకున్నారని వాటిపై అధికారులు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి రాంచందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకు గారి శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన సీఐ. వెంకట్ రాజ్ గౌడ్



అక్షర విజేత.రామయంపేట

ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి విద్యా బోధన చేస్తారని, పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తారని రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నేడు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. స్థానిక వివేకానంద యూత్ సభ్యులు తమ సొంత నిధులతో నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. స్థానిక సీఐ వెంకటరాజ గౌడ్ చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్రాజ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు దోమకొండ పెద్ద శ్రీనివాస్, చిన్న శ్రీనివాస్, వెన్నెల కిరణ్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గుంతలు పడ్డ రోడ్డుకు మొరం పోపిస్తున్న మాజీ సర్పంచ్



అక్షర విజేత కొండపాక

కుక్కునూరు పల్లె మండలంలోని మంగోలు గ్రామ కట్టమైసమ్మ నుండి ఎల్లమ్మ గుడి దగ్గరికి అలాగే కొనాయిపల్లికి వెళ్లే మార్గంలో రోడ్డు చాలా గుంతలు పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న మంగోలు గ్రామ మాజీ సర్పంచ్ పుల్లోజి కిరణ్ కుమార్ చారి మొరం మట్టిని పోపించి ప్రయాణికులకు, అలాగే రైతులకు ఇబ్బంది కలగకుండా రోడ్డును మరమ్మత్తు చేశారు.. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డాక్టర్స్ డే వేడుకలు

### లింబద్రి నాయక్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు




అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామయంపేట్ మండలంలో కేంద్రంలోని ప్రభుత్వ కమిటీ హెల్త్ సెంటర్లు సోమవారం డాక్టర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక లైన్స్ క్లబ్ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ లింబాద్రి నాయక్ తో పాటు పలువురు డాక్టర్లను శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి డాక్టర్స్ డే వేడుకలు నిర్మించారు ప్రజలకు సేవలు అందిస్తున్న వైద్యులకు అవినీతించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అనుమతి లేకుండా నిర్వహించే ఆక్యుపంక్చర్ ఆసుపత్రి తనఖీ....



అక్షర విజేత గద్వాల్ జులై 1/

గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శశికళ , మరియు ఉప – జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్. కె . సిద్ధప్ప ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కె. మధుసూదన్ రెడ్డి , మరియు నరసయ్య హెల్త్ అసిస్టెంట్, భీమ్ నగర్ గద్వాల లో షేక్ భాషా నిర్వహిస్తున్న ఆక్యుపంక్చర్ తెరిపి ఆస్పత్రి (ఆక్యూపంచల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ షేక్ బాషా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ నుండి గద్వాలకు వచ్చి బీమ్ నగర్ లో అనుమతులు లేకుండా క్లినిక్ నిర్వహిస్తున్నాడు.ఈ క్లినిక్ నందు అన్ని రకాల వ్యాధులకు ఆక్యుపంక్చర్ తెరిపి ద్వారా చికిత్స నిర్వహిస్తున్నాడు.ఈ క్లినిక్ , తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్–2010 మరియు రూల్స్ –2011 ప్రకారము రిజిస్ట్రేషన్ చేసుకోలేదు కాబట్టి జిల్లా అధికారులు షేక్ బాషాని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రకారము , క్లినిక్ ని రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆదేశించారు లేనిచో ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు చట్టరీత్యా తీసుకుంటామని తెలిపారు..అదేవిధంగా బిల్డింగ్ యజమాని కి కూడా అనుమతులు లేకుండా క్లినిక్ నిర్వహించుటకు పర్మిషన్ ఇవ్వరాదని ఇచ్చినచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు

## మెప్మా రివ్యూ మీటింగ్ తీసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

సోమవారం రోజు కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మెప్మా ఆర్పి ల రివ్యూ మీటింగ్ కి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ప్రభుత్వ సర్వేలు మరియు సిజినల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా తీసుకోవాలని, మెప్మా మున్సిపల్ కి ఒక కుటుంబం లాంటిది కాబట్టి అందరూ ఆర్పీలు కలిసికట్టుగా పని చేసుకోవాలని మీకేమైనా సమస్యలు ఉంటే పిడి గారి దృష్టికి తీసుకెళ్లాలి అని చైర్పర్సన్ చెప్పారు ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, మెప్మా పిడి. శ్రీధర్ రెడ్డి, డీఈవో.జీవిత,సి ఓ.అనసూయ, మరియు ఆర్పీలు పాల్గొన్నారు.

## మతోన్మాద విధానాలను తిరస్కరించిన ప్రజలు

### ప్రజలపై భారాలు వేయడానికి సిద్ధమైన బిజెపి ప్రభుత్వం

### సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులల్లో కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య




అక్షర విజేత, కొమురవెల్లి:

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి మతోన్మాద విధానాలను ప్రజల తిరస్కరించారని అయినప్పటికీ బొగ్గు గనులను వేలం వేసే పేరుతో ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రజలపై భారాలు వేయడానికి సిద్ధమయ్యారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. ఆదివారం, సోమవారం రోజున కొమరవెల్లి మండల కేంద్రంలో సిపిఎం సిద్దిపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన జి నాగయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 400 సీట్లు సాధించి ప్రతిపక్షం లేకుండా తన ఇష్టారాజ్యంగా మతోన్మాద విధానాలను యదేచ్ఛగా అమలు చేయడానికి సిద్ధమైన నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని తిరస్కరించారని తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అయినప్పటికీ ప్రజలపై మళ్ళీ దాడులు చేయడానికి అనేక చట్టాలు చేస్తుందని మండిపడ్డారు. సాగు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంపై రైతాంగం సాగించిన పోరాటం ఫలితంగా ఉత్తరాది రాష్ట్రాల్లో రైతాంగ పోరాటం జరిగిన అనేక నియోజకవర్గాల్లో బిజెపి చిత్తుచిత్తుగా ఓడిపోయింది అన్నారు. దేశంలో ఇండియా కూటమి బలంగా ఉందని కేంద్రం మెడలు వంచి మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ప్రజల్లో నిరుత్సాహం వ్యక్తం అవుతుందని అన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ను ప్రజలు ఓడించారని దానికి కారణాలను వెతుక్కోకుండా ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతానని అనడం సరైనది కాదని అన్నారు. రాష్ట్రంలో బిజెపి మతోన్మాద ప్రమాదం పెరుగుతుందని దీనిని అరికట్టాలంటే రాజకీయాలకతీతంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకిక తత్వాన్ని కాపాడాలని ప్రజలపై దాడులను ఆపాలని ఐక్యంగా కేంద్ర బిజెపిపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిజెపి పెరిగితే మైనార్టీలు దళితులు గిరిజనులు మహిళల పైన దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు పెరిగిపోతాయని ప్రజలపై రోజురోజుకు దాడులు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రజా సమస్యల పట్ల ఉద్యమించి ప్రజల మనలను పొందాలి తప్ప అక్రమంగా ప్రభుత్వాలను కూల్చి అధికారంలోకి రావాలనుకోవడం ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడమేనని అన్నారు. కేంద్రంలో వామపక్షాల బలం కూడా పెరిగిందని మతోన్మాద విధానాలకి వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లేదని ప్రజా సంక్షేమాన్ని సంక్షేమ పథకాలను గాలికి వదిలేయకుండా డబ్బులతో ఖర్చు లేకుండా పేదలకు ప్రభుత్వ భూములను ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చి 5 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లక్ష కుటుంబాలు 25 జిల్లాల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని అలాంటి వారి పైన గత టిఆర్ఎస్ ప్రభుత్వం దాడులు చేసిందని అదే ఇండ్ల స్థలాలు ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా గుడిసె వాసులపై దాడులు చేసి గుడిసెలను కూల్చివేయడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ డబ్బుతో ఖర్చు లేకుండా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశం ఉంది కాబట్టి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణిని వేలం వేస్తే ప్రజలపై భారం తప్పదు: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్. కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తుందని, పెట్టుబడుదారులకు బొగ్గు గనులను కట్టబెట్టి సింగరేణికి ఎలాంటి బ్లాక్ లేకుండా చేసి ప్రభుత్వ రంగ విద్యుత్తుకు బొగ్గు లేకుండా చేస్తుందని, ఫలితంగా ప్రైవేట్ కంపెనీల నుండి విద్యుత్ కొనుగోలు చేస్తే ప్రజలకు ఇచ్చే రాయితీలు ఉచిత కరెంటు అమలు కాదని దీనివల్ల ప్రజలపై భారం వేయడం తప్ప మరోటి కాదని అన్నారు. ఆదాని కంపెనీ నుండి విద్యుత్ కొనుగోలు చేసి రైతాంగానికి ఉచిత కరెంటు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. సింగరేణిలో ఉత్పత్తి అయిన బొగ్గు ద్వారా థర్మల్ పవర్ వల్ల తక్కువ రేటుకు ప్రజలకు కరెంటు అందిస్తున్నారని ఇప్పుడు ఈ బొగ్గు బావులను ప్రైవేటు వాళ్ళ చేతులకు అప్పజెప్పితే రైతాంగం కరెంట్ బిల్లు కట్టడం తప్ప మరో మార్గం లేదని దీంతో వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చే అవకాశం లేదని అన్నారు. బొగ్గు గనుల వేలం పాటలకు వ్యతిరేకంగా రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి కేంద్రాన్ని నిలదీయాలనిసింగరేణిలో ఉత్పత్తి అయిన బొగ్గు ద్వారా థర్మల్ పవర్ వల్ల తక్కువ రేటుకు ప్రజలకు కరెంటు అందిస్తున్నారని ఇప్పుడు ఈ బొగ్గు బావులను ప్రైవేటు వాళ్ళ చేతులకు అప్పజెప్పితే రైతాంగం కరెంట్ బిల్లు కట్టడం తప్ప మరో మార్గం లేదని దీంతో వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చే అవకాశం లేదని అన్నారు. బొగ్గు గనుల వేలం పాటలకు వ్యతిరేకంగా రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి కేంద్రాన్ని నిలదీయాలని ప్రజా ఉద్యమాలు నిర్మించాలని తెలిపారు. ఇప్పటికే సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా బొగ్గు గనుల వేలంకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక ప్రజాస్వామ్య శక్తులు అందరు కూడా ఐక్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల్ని ఐక్యపరిచే బలమైన పోరాటాలు నిర్మిస్తామని ఈ రాజకీయ శిక్షణ తరగతులు అందుకు వేదిక కానున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కాముని గోపాలస్వామి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, సందబోయిన ఎల్లయ్య, గోడ్డుబర్ల భాస్కర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామసాగర్ మాజీ సర్పంచ్ తాడూరు రవీందర్ కొంగరి వెంకట మావో ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, అమ్ముల బాల నరసయ్య, బద్దిపడిగా కృష్ణారెడ్డి, అత్తిని శారద, బండ కింద అరుణ్ కుమార్, సింగిరెడ్డి నవీన, జాలిగాపు శిరీష, దాసరి ప్రశాంత్, మండల నాయకులు తేలు ఇస్తారి తాడూరు మల్లేష్ బక్కెల్లి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేస్తున్న చంద్రబాబు. తోట సీతారామలక్ష్మి



అక్షరవిజేత,భీమవరం:

ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే 3 వేల పెన్షన్ని 4 వేల రూపాయలు పెంచుతామని ఇచ్చిన హామీని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమలు చేసరని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు.భీమవరం మండలం దొంగ పిండి, కొత్త పూసలమర్రు, గుట్లపాడు, తోకతిప్ప గొల్లవానితిప్ప గ్రామలు భీమవరం పట్టణం బలుసుమూడిలోని వార్డులలో ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తోట సీతారామలక్ష్మి ప్రారంభించి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన మరుసటి నెలనుండి పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తామని తెలుపగా వైసిపి నాయకులు ఈపథకం అమలు అసాధ్యమన్నారని ఇచ్చిన హామీల మాటను ఎన్డీఏ ప్రభుత్వం అమలుచేసి రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో పెంచిన పెన్షన్లు అందించడం ఆనందదాయకమన్నారు.భీమవరం నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా పెన్షన్లు ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ దక్కుతుందని 35 రూపాయలతో ప్రారంభించిన పెన్షన్ పథకాన్ని చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే 75 రూపాయలకు పెంచారని 2014 సంవత్సరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా పేన్షన్ వేయి రూపాయలకు పెంచారని ఇప్పుడు చంద్రబాబు మాటఇచ్చిన ప్రకారం 4 వేల రూపాయలు పెంచి పేదలను ఆర్థికంగా ఆదుకున్నందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలు చంద్రబాబు పవన్ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఈకార్యక్రమంలో డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ దొంగపిండి గ్రామ సర్పంచ్ బోడ్డు రేవతి భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ జనసేన మండల పార్టీ అధ్యక్షులు మోక శ్రీనివాస్ భీమవరం మండల ఐటీడీపీ అధ్యక్షుడు బొడ్డు మోహన్,భీమవరం మండల తెలుగు యువత అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి మాజీ కౌన్సిలర్ పామర్తి వెంకటరామయ్య టిడిపి నాయకులు బొక్క శ్రీనివాస్ బొల్లా రాంబాబు బస్వాని పోతురాజు కొల్లాటి గోవింద్ టిడిపి జనసేన బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలు క్లీన్ గా మరియు గ్రీనీష్ గా ఉండాలి

### -ఎంపీపీ మంచాల అనసూయ కనక రాములు



అక్షర విజేత కొండపాక

కొండపాక మండలంలోనిఅన్ని గ్రామాల సెక్రటరీలతో మరియు వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని గౌరవ ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది ఇట్టి సమావేశంలో భవిష్యత్తులో గ్రామాలు క్లీన్ గా మరియు గ్రీనీష్ గా ఉండాలని గ్రామాలలో సర్పంచ్ పదవులు ముగిసి 6 నెలలు కావస్తున్న గ్రామాల అభివృద్ధిలో అధికారులే పాటుపడాల్సి వస్తుందని అదేవిధంగా భవిష్యత్తులో ఎన్నికలు వచ్చేవరకు ఈ సమస్య గ్రామాలలో ఉండకూడదు మరియు పై అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామాలను ప్రజాప్రతిని వచ్చేవరకు ఆ బాధ్యత మీ అధికారుల అందరిదని ఎంపీపీ గారు సూచించడం జరిగినది అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ హరితహారం, మిషన్ భగీరథ పైప్ లైన్స్ సవ్యంగా చూసుకోవాలని నీటి కొరత లేకుండా ప్రజలకు వీటిని అందించాలని అదేవిధంగా ఈ వర్షాకాలంలో సీజనల్ డిసీజెస్ అరికట్టడానికి దోమలు రాకుండా ఫాగ్ మిషిన్ యూస్ చేయాలని అదేవిధంగా గ్రామాలలో పెండింగ్ లో ఉన్న అన్ని పనులను పూర్తి చేయవలసిందిగా పిఆర్ ఏఈ తిరుపతి రెడ్డి కోరడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్ మరియు ఎంపీటీసీలు బాలాజీ పత్తి ఆంజనేయులు మరియు అధికారులు పాల్గొన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 2,2024

# ప్రజలకు ప్రాణాలు అందించేది వైద్యులే




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ ఎస్.హెచ్.ఓ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో, కమ్మర్పల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో, చౌటుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లలో ఆయా ప్రభుత్వ వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎంలు, ఆశ వర్కర్లు ఉంటది అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు లక్ష్మి ,పూజ, మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం డాక్టర్లు తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, ఎందరోడాక్టర్లు తన ప్రాణాలను సైతం కోల్పోయి ప్రజల ప్రాణాలకు ప్రాణం పోసి నిలిపిన ఘనత వైద్యులకే దక్కుతుందన్నారు. ప్రభుత్వాలు వైద్యులకు మరింత సౌకర్యాలు కల్పిస్తే, మరింత ప్రజలకు సేవలు చేస్తామని వైద్యులు పేర్కొన్నారు. చిన్నపిల్లల నుండి, గర్భిణీ స్త్రీలకు సైతం ప్రాణం పోస్తూ వైద్య చికిత్సలు అందిస్తున్నది వైద్యులేనని వారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు రావడం, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మరింత సేవ చేసేందుకు వైద్యుల కొరతను తీరుస్తుందని, మరిన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, దీంతో తాము మరింత ప్రభుత్వ ఆశయాల మేరకు ఆకాంక్ష మేరకు వైద్య సేవలకు మరింత కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సంజీవ్, సూపర్వైజర్లు పద్మ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా యాసిన్ అరాపత్ బాధ్యతల స్వీకరణ




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోగల బాల్కొండ మండల నూతన ఎస్సైగా సోమవారం రోజున యాసిన్ ఆరాపత్ బాధ్యతలు చేపట్టారు. బాల్కొండ ఎస్సైగా విధులు నిర్వర్తించిన గోపి నిర్మల్ జిల్లా కేంద్రంలో రిపోర్ట్ చేశారు. నూతన బాల్కొండ మండల ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన యాసిన్ అరాఫ త్ నిర్మల్ టౌన్ లో ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా బాల్కొండనూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన యాసిన్ అరాఫత్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలైనా జూదం, అక్రమ మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ, గ్రామాలలో శాంతి పరిరక్షణ, దొంగతనాలు, మహిళలను వేధించే పోకిరిల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, మండల ప్రజల పరిరక్షణతో పాటు సేవ చేయడమే తమ విధి అని బాల్కొండ నూతన ఎస్సై యాసిన్ అరాపత్ పేర్కొన్నారు. మండల, గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రతి ఒక్కరూ సహకరిస్తే తమ వంతు బాధ్యతగా సమస్యలు లేని ప్రశాంతమైనబాల్కొండ మండలం గా తీర్చిదిద్దేందుకు తన వంతు తాను కృషి చేస్తానన్నారు. ప్రజల పరిరక్షణ, ప్రజల సేవయే తన లక్ష్యం అని పేర్కొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్ల వేలం పాట



Highest bidder is1) Sri. Hanamanthred
of Rs.1900/-tractor No TS-04-UD-9600 , hig
No. TS-17-E-0027 amount of Rs.1700/- high
Pitlam Village for the Amount 1700/- and th
The above said both highest bidders
the Tahsildar Walta Account No.04491001

అక్షర విజేత పిట్లం.

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మూడు ఇసుక ట్రాక్టర్ల వేలంపాట పిట్లం ఆధ్వర్యంలో నిర్వహించారు. టీఎస్ 04 యు డి 96 00 ట్రాక్టర్ ఇసుక పిట్లం గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డికి 1900 లకు దక్కింది మరియు రెండవది టీఎస్ 17 ఈ 0027 నంబర్ గల ట్రాక్టర్ ఇసుక 1700 శ్రీరాములుకు దక్కింది టీఎస్ 16 సికె 4405 గల ట్రాక్టర్ ఇసుక 1700 లకు జ్ఞానేశ్వర్ రావుకు దక్కింది పిట్లం తహసిల్దార్ వాల్టా ఖాతా నెంబర్ 044910011106425 నెంబర్ కు పంపించారు.

# పంటలు సాగుచేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

## పెట్టుబడి సహాయం సకాలంలో అందాలి

## ప్రభుత్వ ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల డిమాండ్

అక్షరవిజేత, పాపన్నపేట






పంటలు సాగుచేసుకునే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని అన్నదాతలు డిమాండ్ చేశారు . సోమవారం ప్రభుత్వ ఆదేశానుసారము మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఐకెపి సమావేశం మందిరంలో రైతు భరోసా పథకముపై అభిప్రాయ సేకరణ నిర్వ హించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, పాపన్నపేట పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ గునిశెట్టి మల్లేశం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం సకాలంలో అందజేయాలని, సాగు చేసే రైతులందరికీ పరిమితి లేకుండా రైతుబరోసా పథకం వర్తింప చేయాలని కోరారు. కౌలు రైతులకు సైతం రైతుభరోసా పథకం ఇవ్వాలన్నారు. పెట్టుబడి సహాయం సకాలంలో రైతులకు అందేలా చూడాలన్నారు. గుట్టలకు, చెట్లకు, సాగుకు పనికిరాని దానికి రైతుబరోసా చెల్లించవద్దన్నారు. మరి కొంత మంది రైతులు కేవలం 5 ఎకరాల వరకే పరిమితం చేయాలని అధికారులకు సూచించారు. సమగ్ర సర్వే చేయించి వ్యవసాయేతర భూములను తొలగించి కేవలం సాగు భూములకు మాత్రమే ఇవ్వాలన్నారు. 10 ఎకరాల వరకు పరిమితి విధించి పెట్టుబడి సాయం రైతు భరోసా కింద అందించాలని కొంత మంది తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ అభిప్రాయ వివరాలని రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని వ్యవసాయ శాఖ డీఏఓ గోవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గునిశెట్టి మల్లేశం, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, ఎంపీపీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ గౌస్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు టి గురుమూర్తి గౌడ్, పి బాపురెడ్డి, సొసైటీ డైరెక్టర్లు పోతేదార్ రుక్మిణి మల్లన్న, లక్ష్మీనారాయణ, దుర్గయ్య, బెజగం విట్టలేశ్వర్, సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీల చేర్మెన్ పదవి దక్కేది ఎవరికో...



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

జువ్వాడి అండదండలు నిస్వార్థ నాయకుడు కొంతం రాజాం కు ఉండాలని పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు అంతటా ఇదే గుస గుస కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన కొంతం రాజాం కోరుట్ల నియోజకవర్గంకి సూపరాచితుడు మాజీ మినిస్టర్ జువ్వాడి రత్నాకర్ రావు కాంగ్రెస్ పార్టీ లో నమ్మిన బంటుగా ఇప్పుడు జువ్వాడి సోదరులకు నమ్మిన బంటుగా ఉన్నాడు 3 పర్యాయలు ఎమ్మెల్యే గా పోటీ చేసిన జువ్వాడి నర్సింగారావు కి అన్నివిధాలుగా దగ్గరుండి ప్రతి విషయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అన్నింటిని సమర్థవంత%శీ%గా ఎదుర్కొని నిలబడ్డ కొంతం రాజాం పార్లమెంట్ ఎన్నికల ముగిశాయి. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నామినేటెడ్ పదువులు భర్తీ చేసే ఆలోచనలో ఉన్నట్టు వినికిడి జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో జోరుగా మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం పై కన్నేసిన కాంగ్రెస్ సీనియర్ నేతలు నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆశీస్సులు ఎవరిపైన ఉన్నాయో అని నియోజకవర్గ ప్రజలలో చర్చ జరుగుతుంది. కోరుట్ల నియోజక వర్గం లో నాలుగు మండలాలు ఉండగా కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్ కావడంతో కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ నేత పెరమండ్ల సత్యనారాయణ గౌడ్, గంగాధర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్టు వినికిడి. అయితే కొంతం రాజం గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా,కోరుట్ల మండల అధ్యక్షుడిగా, కోరుట్ల జడ్పీటీసీ చేసిన అనుభవం %ఓజ్ౖఎ% గా ఉండి ఇప్పడి వరకు పార్టీ మారకుండా వున్నడు ఆర్థికంగా నష్టపోయిన కూడా జువ్వాడి రత్నాకర్ హయం నుండి జువ్వాడి నర్సింగరావు వరకు పార్టీని విడక 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నాడు. పార్టీకి సేవ చేస్తూ ముఖ్య నేతల మన్ననలు అందుకున్నాడు. అందుకే కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కొంతం రాజంకే ఇవ్వడానికి జువ్వడి నర్సింగ రావు మొగ్గుచూపుతాడు అని కాంగ్రెస్ శ్రేణులు పట్టణ ప్రజలు జువ్వాడి బ్రదర్స్ అండదండలు దండుగ కొంతం రాజాం కె ఉన్నాయని విశ్వసిస్తున్నారు. ..

# తాండూరులో నిర్వహించిన ప్రజావాణిలో 13 దరఖాస్తులు




అక్షర విజేత, తాండూర్ : వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 13 ఆర్జీలు వచ్చినట్లు ఆర్డీవో శ్రీనివాస తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం మొదటిసారిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన అభివృద్ధి శాఖల దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కొనసాగింపు పై ఆసక్తికర వ్యాఖ్యలు

## ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ.




లిఅక్షరవిజేత,భీమవరం:

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో పంచారామ క్షేత్రం ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి ఆలయ ప్రాంగణంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఏ ఒక్కరు నిర్ణయం తీసుకునే వ్యవహారం కాదు గతంలోని మోడీ అధికారంలోకి రాకముందే ఒక పాలసీపరంగా తీసుకున్న నిర్ణయం. అలాగే ఒక్క విశాఖ ఉక్కు కు సంబంధించి విషయం కాదన్నారు. రీ ఇన్వెస్ట్మెంట్ ప్రక్రియలో భాగంగా విశాఖ స్టీల్ ప్లాంట్ దానిలోకి రావడం జరిగింది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్తో అది కొనసాగాలని తెలుగు ప్రజలకు చాలామందికి ఉంది. దీనిపై కేంద్రంలో ఉన్న పెద్దలను కలిసి ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది. ప్రభుత్వ పాలసీ విధానపరమైన నిర్ణయం ఏ ఒక్కరి నిర్ణయం కాదు అన్నారు. ఏ విధంగా విశాఖ ఉక్కును రక్షించు కోవడానికి అవకాశం ఉంది అనేది ప్రధానమంత్రి తో మాట్లాడి ఆయన నిర్ణయాన్ని బట్టి భవిష్యత్తు నిర్ణయం ఉంటుందన్నారు.

# పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడు .



అక్షర విజేత మైలవరం ప్రతినిధి

ఇచ్చిన మాట ప్రకారం ఆడిన మాట తప్పకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్ మొత్తాన్ని రూ. 4వేలకు పెంచి, గత మూడు నెలల మొత్తాన్ని కలిపి రూ. 7వేలు అందజేస్తున్నట్లు తెదేపా కార్యకర్తలు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ నల్లగుంటలో సోమవారం పింఛన్ లబ్ధిదారులకు పెంచిన ఫించన్ సొమ్మును అందజేశారు. లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్ సొమ్ము అందిస్తుండడంతో లబ్ధిదారులు మురిసిపోతున్నారు. ముఖ్యంగా అవ్వతాతలు ఆనందంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు చెబుతున్నారు. తెదేపా పార్టీ కార్యకర్తలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారులు సద్విని చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాలపచ్చి రొట్ట ఎరువులపై రైతులకు అవగాహన కారిక్రమం.



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి, గుమ్లాపూర్ గ్రామాల రైతు క్షేత్రాల్లో సోమవారం డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆద్వర్యంలో నవ ధాన్యాల ద్వార పచ్చిరొట్ట ఎరువుల తయారు విధానం, భూసారపెంపుదల,మిత్ర పురుగులను,మరియు నేలా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో రైతులకు వివరించారు.. (డబ్ల్యు డబ్ల్యు ఎఫ్) వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ అనే స్విస్ ఆధారిత అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థ ఆద్వర్యంలో. నవక్రాంతి రైతు ఉత్పత్తి విధానంపై టెక్నికల్ అధికారి మాధవి మాట్లాడుతూబెటర్ కాటన్ ఇనిషియేటివ్ కార్యక్రమం క్రింద పత్తిలో అంతర్ పంటగా నవ దాన్యాల సాగు చేస్తూ నేల సహజ స్వభావాన్ని కాపాడుకోవడం ఎలాగో రైతులకు అర్థమయ్యే విధంగా తెలియ జేశారు.వేసవిలో రైతులుపెసర,శనగ ,పిల్లిపేసర,జిలుగా, బొబ్బర,మినుములు,మొక్కజొన్న,గోధుమ,రాగులు,సజ్జలు ఇలా పచ్చిరొట్ట నవధాన్యాలను దుక్కిలో చల్లుకొని, రెండు మూడు నీటి తడులను ఇచ్చి45రోజుల వయస్సులో పూత దశలో పంటను భూమిలో కలియదున్నాలి.తద్ ద్వారా అది భూమిలో కుళ్లిపోయి కంపోస్టు ఎరువు లాగ తయారు అయి కర్బనం పెరిగి అంతర్ పంటమొక్కలకు పోషకాలను అందిస్తుందనీ అన్నారు, ఇలాంటి సాగు విధానాలతోముఖ్యంగా జీవవైవిధ్యాన్ని కాపాడుకోవచ్చునీ,మిత్రపురుగుల సంరక్షణ,భూసార పెంపు మెరుగవుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో పి యు మేనేజర్ నిఖిత, ఫీల్డ్ ఆఫీసర్ చంద్ర లీల,సాయి కుమార్, రాజ శేఖర్ ,రైతులు విలాసాగరం అంజయ్య, పొరండ్ల మోహన్,బద్దేనే పెల్లి రాజు,లచయ్య,కొమ్ము వెంకటి,ఇంద్రవ్వ మొదలగు వారు పాల్గొన్నారు.

## పాపన్నపేట లో భారీ చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్-రిమాండ్

**పదిన్నర తులాల బంగారు నగలు, వెండి నాణేలు- 14 వేలు నగదు స్వాధీనం**

**కేసును ఛేదించిన ఎస్ఐ - కానిస్టేబుల్ లను అభినందించిన సిఐ కేశవులు**



అక్షరవిజేత, పాపన్నపేట
మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీ వీరభద్ర కిరాణా దుకాణం గోడకు రంధ్రం వేసి అందులో ఉన్న నగదు, బంగారం చోరికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి సోమవారం రిమాండ్ కు పంపినట్లు మెదక్ రూరల్ సీఐ కేశవులు తెలిపారు. సిఐ కేశవులు,ఎస్ఐ నరేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండాకు చెందిన దేవసోత్ రాజు అలియాస్ బట్టు, దేవసోత్ రాజులు అప్పుడప్పుడు చోరీలకు పాల్పడేవారు. ముందుగా అనుకున్న పథకంలో భాగంగా గత నెల 24న రాత్రి 12గంటల ప్రాంతంలో పాపన్నపేటలో ఉన్న వీరభద్ర కిరణాం వెనుక గోడకు వెంట తెచ్చుకున్న గునపంతో తవ్వి కన్నం వేశారు.దేవసాత్ రాజు బయట గస్తీ కాస్తుండగా ఇంకో వ్యక్తి రాజు అలియాస్ బట్టు కన్నం నుండి లోపలికి వెళ్ళాడు.ముందుగా దుకాణంలో అదే గునపంతో దుకాణంలో ఉన్న నగదు కౌంటరుని ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు, బంగారం, వెండి వస్తువులను, ఎల్ఈడి టీవీ, డీవీఆర్ తీసుకొని వెంట తెచ్చుకున్న గునపాన్ని, బ్లూటూత్ ఇయర్ ఫోన్ అక్కడే వదిలేసి వెళ్లి పోయాడు.అనంతరం ఇద్దరు కలిసి చోరీ చేసిన వస్తువులతో నడుచుకుంటూ ఇంటికి వెళ్లి పోయారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.సీసీ కెమెరాలలో రికార్డు, ఘటనా స్థలంలో లభ్యమైన నిందితుడి బ్లూటూత్ ఇయర్ ఫోన్, డీవీఆర్ ద్వారా ఇద్దరిని నిందితులుగా గుర్తుంచి ఇద్దరిని వారి ఇంటి వద్ద సోమవారం ఉదయం అరెస్టు చేసి విచారించి వారి వద్ద నుండి పదిన్నర తులాల బంగారు నగలు, రెండు తులాల వెండి నాణేలు, రూ.14వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు.వారిని సోమవారం రిమాండ్ కు తరలించినట్లు సిఐ కేశవులు, ఎస్ఐ నరేష్ లు తెలిపారు.నిందితులు గతంలో సైతం పలు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు.కేసును ఛేదించిన ఎస్ఐ నరేష్, కానిస్టేబుల్ లను సీఐ కేశవులు ప్రత్యేకంగా అభినందించారు.

## 50 కోట్లు విలువచ్చేసే ప్రభుత్వ భూమిని అక్రమ డాక్యుమెంట్ కబ్జాదారుల నుండి కాపాడండి కలెక్టర్ కార్యాలయ ముందు ధర్నా బీరంగూడ గ్రామ ప్రజలు



అక్షర విజేత పటాన్చెరు
అమీన్ పూర్ మున్సిపల్ బీరంగూడ లో 993 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమ దస్తావేజు లతో 842.844 సర్వే నెంబర్ వేసుకొని తప్పుడు దస్తావేజు లతో 5000 వేల గజాలు సుమారు 50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని బీరంగూడ గ్రామ పెద్దలు అడెల్లి రవీందర్ కొకలా శ్రీనివాస్ నందరం రమేష్ గౌడ్ ఇంద్రేషం ప్రకాష్ ఏడ్ల మల్లేష్ మకాం మల్లేష్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బీరంగూడ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి కలెక్టర్ కు మెమోరాండం సమర్పించారు ఈసందర్బంగా బీరంగూడ గ్రామ పెద్దలు మాట్లాడుతూ తప్పుడు డాక్యుమెంట్ల తో కోట్ల రూపాయలు విలువ జేసే ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తక్షణమే అక్రమంగా నిర్మించి ప్రహరీ గోడను తొలగించాలని డిమాడ్ చేశారు 842 844 సర్వే నెంబర్ తో ప్రభుత్వ భూముల్లో రేజిస్టర్ చేస్తున్న వారిపై మరియు సబ్ రీజస్టర్ పై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు అదేల్లి రవీందర్ నందరం రమేష్ గౌడ్ కొకలా శ్రీనివాస్ ఇంద్రేషం ప్రకాష్ ఏడ్ల రాజమల్లేష్ మకాం మల్లేష్ చిన్న వీరేశం శంకర్ బంటు రమేష్ బంటు ప్రవీణ్ పెద్ద వీరేశం బంటు శివ జ్ఞానేశ్వర్ నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



అక్షర విజేత మహేశ్వరం
అస్సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.మహేశ్వరం మండల కేంద్రం లో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, ఫ్లెక్సీ ని దిష్టిబొమ్మగా తయారుచేసి దహనం చేసి ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుల పై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు. డి కృష్ణ యాదవ్, ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగినది.ఫిర్యాదు స్వీకరించిన సీఐ వెంకటేశ్వర్లు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సయ్యద్ ఆదిల్ అలీ , మునుగుపాటి నవీన్ , కాట్రగడ్డ వాసుబాబు,కాడమోని ప్రభాకర్,సుధీర్ గౌడ్,, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ట్రెజరీ అధికారిగా రాజశేఖర్ అందరి మన్ననలు పొందారు : ఉమ్మడి కృష్ణా జిల్లా ట్రెజర్ యూనియన్ నాయకులు



అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో

సేవ భావంతో పాటు సబ్ ట్రెజరీ అధికారిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి విస్సన్నపేట సబ్ ట్రెజర్ లాము రాజశేఖర్ అని ఎన్.టి.అర్ జిల్లాకు చెందిన ట్రెజర్ యూనియన్ నాయకులు కొనియాడారు. పదవీ విరమణ సందర్భంగా స్థానిక కుమార్ కోచింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కార్ర్యమంలో పలువురు ట్రెజర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ..ఉమ్మడి కృష్ణాజిల్లా ఎక్కడ పని చేసినా అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ,ఆయన మంచి సేవాభావం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. సమయపాలనతో పాటు ఆఫీసుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేసేవారని కొనియాడారు. విస్సన్నపేట పెన్షన్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రిటైర్డ్ కాగానే వారికి వచ్చే బెనిఫిట్స్ సకాలంలో అందే విధంగా పని చేసి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన ట్రెజరీ నాయకులతో పాటు నూజివీడు, తిరువూరు,మైలవరం,నందిగామ,విజయవాడ కు చెందిన ట్రెజరీ అధికార్లు, విస్సన్నపేట రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు ప్రత్తిపాటి ధనరాజు, నల్లంటి సూరిరాజు, జె.టి.రాజేంద్ర ప్రసాద్, మోహన్ రావు, పలువురు ఉపాద్యాయులు , ఉద్యోగుల యూనియన్ నాయకులు రవి కుమార్,కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ డి జి పాఠశాలల్లో జాతీయ వైద్యుల దినోత్సవం



అక్షర విజేత,చొప్పదండి:
పట్టణం లోని అశోక్ నగర్ ఎస్ ఆర్ డిజి పాఠశాలలో జోనల్ ఇన్చార్జి శశిధర్ ఆద్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం ( నేషనల్ డాక్టర్స్ డే) ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నార్ల మహేందర్(ఎంబిబిఎస్ డిసిహెచ్), డాక్టర్ కార్తీక్(బీడిఎస్ ఎండి) హాజరయ్యారు. ఇన్చార్జి శశిధర్ డాక్టర్లను శాలువా కప్పి సన్మానించారు. విద్యార్థులకు పలు ఆరోగ్య పరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాక్టర్ల వేషధారణలతో చేసిన సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ సూపరింటెండెంట్ కు అభినందనల వెల్లువ



అక్షర విజేత, నిజామాబాద్
ప్రతినిధి : జాతీయ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ లో తెలంగాణ జూడా, ఆసుపత్రి సిబ్బంది ఆద్వర్యంలో డాక్టర్స్ డే ను నిర్విహించడమే కాకుండా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపరింటెం డెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ హాజరయ్యారు. అలాగే నిజామాబాద్ లాయన్స్ క్లబ్ సహర ఆద్వర్యంలో సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ ను సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ లాయన్స్ క్లబ్ సంస్కృతి ఆద్వర్యంలో, కీయా మోటర్స్ చైర్మన్, నిజామాబాద్ ఐకే సర్వీసెస్ ఆద్వర్యంలో, నిజామాబాద్ జెసిఐ ఇందూరు ఆద్వర్యంలో సూపరింటెండెంట్ ను కలిసి అభినందనలు తెలిపారు. నిజామబాద్ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆద్వర్యంలో, నిజామాబాద్ వరున్ మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ బృందం, రిలయాన్స్ జూవెలర్స్ ఆద్వర్యంలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ను కలిసి అభినందనల తెలిపారు.

## ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి -టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్ కు వినతి



అక్షర విజేత, నిజామాబాద్
సిటి : కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరుతూ తెలంగాణా ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ మెంబర్ కోదండరామ్ కు డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సోమవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన కోదండరామ్ ని కలిసిన నాయకులతో సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు విజయ్ కుమార్, గుత్ప ప్రసాద్, టిఎన్ జివో నాయకులు గైని గంగారాం, నారాయణ రెడ్డి, అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పండగ పింఛన్ కార్యక్రమం- ఎమ్మెల్యే సత్య ప్రభ



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:ఏలేశ్వరం పట్టణములోని 18 వ వార్డులో ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమమును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధాప్య,దివ్యాంగ, వితంతుల పెన్షన్ ను పెంచిన ఘనత ఆయనదే అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో తొలి సంక్షేమ పండుగ మొదలైందని ఆమె అన్నారు. అనంతరం మండలంలోని లింగంపర్తి,బద్రవరం గ్రామాలలో వృద్ధాప్య పింఛన్ కార్యక్రమంలోపాల్గొన్నారు.అనంతరం నియోజవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపి అరవింద్ ను పరామర్శించిన ఎపి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు మాజి మంత్రి డి.శ్రీనివాస్ మరణించిన విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపి అరవింద్ నివాసనికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా డిఎస్ తో తనకు ఉన్న అనుబందాన్ని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గుర్తుచేసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు భగవంతుడు డిఎస్ ఆత్మకు శాంతి చేకురాలి ఆకాంక్షించారు. అంతకు ముందు డిఎస్ అంతక్రియలు జరిగిన ఫాం హౌస్ కు వెళ్లి శ్రద్దంజలి ఘటించారు. అలాగే వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఎర్రబెల్లి ప్రదీప్, ఎడ్ల అశోక్ రెడ్డి, ఎంపి ని కలిసి పరామర్శించారు.

## రోడ్డు పక్కనే దర్జగా బోరు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిత్యం రద్దీగా ఉండే బోదన్ రోడ్డులో ఆదివారం రాత్రి మహబూబ్ సుభాని దర్గా ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా రోడ్డుపైనే ఓ వ్యక్తి బోరు వేయించి దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశాడు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో తన ఇంటికి కావాల్సిన నీటి కోసం దర్జాగా రోడ్డును కబ్జా చేయడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంత జరుగుతున్న స్థానిక కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## ఇకపై నెలనెలా 1వ తేదీన ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ.







అక్షర విజేత మైలవరం ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో 2,35,477 మందికి రూ.160.53 కోట్ల పింఛను సొమ్ము పంపిణీ.

జిల్లా కలెక్టర్ సృజన తో కలసి పింఛన్ సొమ్ము అందజేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు.

ఎన్టీఆర్ జిల్లా,ఇకపై నెలనెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలంలోని జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన తో కలసి, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు సోమవారం ఉదయం పెంచిన పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. ముందుగా కలెక్టర్ సృజన ని ఘనంగా స్వాగతించి, శాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..

ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్టీఆర్ భరోసా పేరుతో పింఛన్ ను ఇంటి వద్దనే అందించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశామన్నారు.ఏప్రిల్ నెల నుండి పెంచిన పింఛన్ మొత్తాన్ని అందించనున్న నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి నెలకు రూ.1000లు చొప్పున మొత్తం రూ.3వేలు, జూలై నెలకు గాను రూ.4వేలు మొత్తం కలిపి రూ.7 వేలు అందజేస్తున్నట్లు వివరించారు.ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో పూర్తి పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కేటగిరీలకు సంబంధించి మొత్తం 2,35,477 పెన్షన్ లబ్ధిదారులకు రూ.160.53 కోట్ల రూపాయల నగదును పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పింఛన్ సొమ్ము సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు, అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి చేస్తే మళ్లీ గెలిపిస్తారు.

### ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం

### పదవి పోయిన ప్రజలకు సేవ చేయండి

### ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

అక్షర విజేత ,తాండూరు

వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం ప్రజలకు మంచి చేసే ప్రతినిధులుగా మళ్లీ గెలుస్తారని ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి ఎమ్మెల్యే బుయ్యన్ని మనోహర్ రెడ్డిలు అన్నారు.

సోమవారం తాండూర్ మండల ఎంపీపీ అనిత గౌడ్ అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు. అనంతరం ఈనెల 4వ తేదీన ఎంపీటీసీల పదవీకాలం ముగియనున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఎంపీటీసీలకు జ్ఞాపకార్థంతో శాలువాలు పూలమాలలో సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిత్యం ప్రజలలో ఉండి వారికి మంచి చేస్తే మళ్లీ సర్పంచులు ఎంపిటిసిలుగా గెలిపిస్తారని గత ప్రభుత్వం స్థానిక సంస్థలకు పట్టించుకోలేదని.

కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలోపేతం చేస్తానన్నారు. బిసి కుల గణ వలన సర్పంచు. ఎంపీటీసీల రిజర్వేషన్లు మారే అవకాశం ఉందని అన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ 6 గ్యారెంటీలు అమలు చేస్తానన్నారు. ఇప్పటికీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గృహ చిత్తూర్ కింద 2 యూనిట్లు లోపు కరెంట్ బిల్లు ఉన్న వారికి జీరో బిల్లులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీపీ, డైరెక్టర్ సంఘం రవి గౌడ్, ఎంపీపీ అనిత గౌడ్, ఎంపీపీ స్వరూప రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు శంషోద్దీన్, ఎంపీటీసీలు రవిచిందే, సంపత్ కుమార్, రాజ్ కుమార్, శివకుమార్, శాంత కుమార్, స్వరాజమ్మ, సుశీలమ్మ, శ్యామల, రత్నమాల, సమ్మ, సీత భాయ్, నాయకులు వడ్డే శ్రీనివాస్, ఎస్ పండరి మేఘనాథ్ గౌడ్, విజయలక్ష్మి, వెంకటేశం, శ్రీనివాస్ గౌడ్ లు ఉన్నారు

## చింతపల్లి అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి దేవరకొండ ఎమ్మెల్యే

అక్షరవిజేత, దేవరకొండ

చింతపల్లి మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఈనెల రెండవ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతులమీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది . కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు, మిత్రులు,శ్రేయోభిలాషులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి ఆహ్వానించువారు

చింతపల్లి ప్రెస్ అసోసియేషన్కమిటీ సభ్యులు చింతపల్లి

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా వైద్య దినోత్సవం




అక్షర విజేత పిట్లం

అంతర్జాతీయ వైద్య దినోత్సవ సందర్భంగా సోమవారం నాడు పిట్లం మండల రేడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పిట్లం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివకుమార్,డాక్టర్ అబ్దుల్ సమద్,డాక్టర్ అర్జున్, డాక్టర్ పూజ లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ముఖ్యమని జన్మనిచ్చింది తల్లి అయితే పునర్జన్మని ఇచ్చేది ఒక డాక్టర్ మాత్రమే అని అన్నారు.అందరూ కూడా దేవుని తర్వాత డాక్టర్ కు మొక్కుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ బాన్సవాడ డివిజన్ చైర్మన్ మర్గల వేణుగోపాల్, పిట్లం మండల వైస్ చైర్మన్ బొడ్ల రాజు, సభ్యులు కిషన్, పుట్నాల లక్ష్మీనారాయణ,రమణ గౌడ్, ధన్నారపు సంతోష్, బెజగం శేఖర్, పడిగేల విజయకుమార్ పాల్గొన్నారు.

## తాళాలు పగలగొట్టి ఇంట్లో నుండి బంగారం నగదు విలువైన వస్తువుల చోరీ

అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోని గుర్రం చంద్రకళ అనే గృహిణి ఇంట్లో దొంగతనం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఆమె తెలిపిన వివరాల ప్రకారం గత నెల 26న బంధువులతో కలిసి తిరుపతి దర్శనానికి వెళ్లడానికి ఇంటికి తాళం వేసి వెళ్ళింది 30వ తేదీన తన అక్క కూతురు ఇంటికి వచ్చి చూడగా ఇల్లు మెయిన్ గేటు డోరు పక్క డోరు తెరిచి ఉన్నాయని ఫోన్ చేసి తెలిపింది మేము సోమవారం మధ్యాహ్నం వచ్చి చూడగా ఇంట్లో నాలుగు బీరువాలు తెరిచి ఉండి సామానులన్నీ చిందరవందలుగా పడి ఉన్నాయి మూడు తులాల బంగారం పుస్తెలతాడు మూడు తులాల వసంత హారము నాలుగు తులాల చంద్రహారము నాలుగు తులాల బంగారు గాజులు ఒక లక్ష రూపాయలు నగదు ఒక ఐపాడ్ ఇంకొక పాడ్ మొత్తము సుమారు నాలుగు లక్షల నలభై మూడు వేల రూపాయల విలువైన వస్తువులు బంగారము, కనబడటం లేదని మేము లేని నాలుగు రోజులలో ఎవరో తాళాలు పగలగొట్టి ఎత్తుకెళ్లారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు

## సీజినల్ వ్యాదుల బరిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రజలు సీజినల్ వ్యాదుల బరిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నగర మేయర్ దండు నీతూ కిరణ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని మున్సిపాల్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఆమో మాట్లాడారు. వర్షకాల దృష్ట్యా సీజినల్ వ్యాధులు ప్రబలకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజాలకు విజ్ఞప్తి చేసారు. ఇంటి పరిసరలలో నీరు నిలువ కుండా చూడాలని దోమల ద్వారా డెంగి, మలేరియా నిలిచిన నీటిలో పెరిగే అవకాశం ఉన్నందున నీటి కుళాయిలను ఎప్పటికప్పుడు శుభం చేసుకొని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవలని అన్నారు. మునిసిపాలిటీ ద్వార తీసుకోవలసిన అన్నీ చర్యలు చేపడుతున్నామని, నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయటం, మురికి నాళాల పూడికతీయటం పూర్తి చేసామని అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నమని, ఇండ్ల మధ్య ఉన్నా ఖళీ స్థలలలో నీరు నిలిచినట్లైతే నీటిని తొలగించే యంత్రాంగం ప్రతి జోన్ పరిదిలో అందుబాటులో ఉంటుదని తేలిపారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
మంగళవారం జూలై 2,2024

## భీమవరం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి నటువంటి చదలవాడ నాగరాణి....





అక్షరవిజేత,భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కేంద్రంగా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి నటువంటి చదలవాడ నాగరాణి సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పవృక్షం అందించి అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు మా సంస్థ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భీమవరంలోని స్వచ్ఛంద సంస్థలన్నీ సేవా కార్యక్రమాలకు ముందు ఉంటారని,జిల్లా అభివృద్ధిలో భాగంగా మేమంతా మీకు వెనుకుండి సహకరిస్తామని కృతజ్ఞతలు తెలిపారు. భీమవరం పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ , వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు.


## ఐదు సంవత్సరాల నుండి రా పిల్లలను పాఠశాలలో చేర్పించాలి-హెచ్ఎం





అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను పాఠశాలలు చేర్పించాలని మండలంలోని తిరుమాలి మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి బాబురావు కోరారు. ఈ మేరకు సోమవారం నేను బడికిపోతా కార్యక్రమంలో భాగంగా తిరుమాలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్డులు, ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 5సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని నినాదాలు చేస్తూ,ప్లకార్డులతో వీధిలన్నీ తిరిగి ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్ బాబు, తూమురౌతు శ్రీనివాసరావు, టి. రాజ్యలక్ష్మి,ఏ సత్యగౌరి,జి రాజ్యకళ, ఆర్ రాజ్యలక్ష్మి, వి పరిమళ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు -నేటి నుంచి కొత్త చట్టాలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖ కొత్త నేర చట్టాలను సోమవారం జారీ చేసింది. ఈ కొత్త చట్టం వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు ఇకపై నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయొచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఎవరైనా పోలీస్ స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఎక్కడైనా ఫిర్యాదు చేయొచ్చు. అరెస్ట్ అయిన బాధితుడు ఆ విషయాన్ని తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులకు తన పరిస్థితి తెలియజేసే వీలుంటుంది. దీనివల్ల బాధితుడికి తక్షణసాయం లభించే వీలుంటుంది. అరెస్ట్ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌తోపాటు జిల్లా ప్రధాన కేంద్రాల్లోనూ బహిరంగంగా ప్రదర్శిస్తారు. దీనివల్ల బాధితుల కుటుంబ సభ్యులు, స్నేహితులకు ముఖ్యమైన సమాచారం తెలిసే వీలుంటుంది. హేయమైన నేరాల్లో వీడియోగ్రఫీ తప్పనిసరి. దీనివల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగే అవకాశం ఉంది. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో దర్యాప్తు రెండు నెలల్లోనే పూర్తికావాలి. బాధిత మహిళలు, చిన్నారులకు ఉచితంగా ప్రాథమిక చికిత్స, వైద్య చికిత్స అందించాల్సి ఉంటుంది. సమన్లను ఇకపై నేరుగా వెళ్లి ఇవ్వాల్సిన పనిలేదు. ఆన్‌లైన్‌లో పంపించవచ్చు. మహిళలపై నేరాల విషయంలో బాధితురాలి వాంగ్మూలాన్ని మహిళా మేజిస్ట్రేట్ ఎదుట నమోదు చేయాలి. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలి. బాధితులతోపాటు నిందితులకు కూడా ఎఫ్ఐఆర్ కాపీ నకలును ఉచితంగా అందిస్తారు. పోలీస్ రిపోర్ట్, చార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను రెండువారాల్లో పొందొచ్చు. కేసు విచారణలో అనవసర ఆలస్యాన్ని నివారించేందుకు కోర్టులు గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేయాలి. సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలుచేయాలి. అత్యాచార కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీసులు నమోదు చేయాలి. మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారితోపాటు 15 ఏళ్లలోపు పిల్లలు, 60 ఏళ్లకు మించి వయసున్నవారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వారు తాము నివసిస్తున్న చోటే పోలీసుల సాయం పొందొచ్చు.

## మహేశ్వరంలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు ముఖ్య అతిధిగారంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాద్ రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి. మహేశ్వరం మండలంలోని నాగారం, నందు పల్లి, మన్సాన్పల్లి, రామచంద్రగూడ, పెండ్యాల, ఉప్పు గడ్డ తండా, గంగారం, హర్షగూడ, మహేశ్వరం గ్రామాలలో 107.6 లక్షలతో జిల్లా పరిషత్ నిధులనుండి సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను స్థానిక ఇంచార్జ్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ తో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన హయాంలో రంగారెడ్డి జిల్లాలో ఎన్నో అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు గత ప్రభుత్వ హాయంలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరిచేందుకు తన శాయశక్తులు కృషి చేశానని ఆమె తెలిపారు. అందులో భాగంగా మహేశ్వరం మండలంలో సైతం తన నిధుల కింద పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతన హయాంలో రంగారెడ్డి జిల్లాలో ఎన్నో అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు గత ప్రభుత్వ హాయంలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరిచేందుకు తన శాయశక్తులు కృషి చేశానని ఆమె తెలిపారు. అందులో భాగంగా మహేశ్వరం మండలంలో సైతం తన నిధుల కింద పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడిని అరికట్టాలి

**నోటీస్ బోర్డులో కనపడని ఫీజులు**

**ప్రైవేట్ స్కూల్లో కనబడని నియమ నిబంధనలు**

**కనీస మౌలిక వసతులు లేకున్నా అధిక ఫీజులు**

**ముడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్న విద్యాశాఖ అధికారులకు**

**ప్రైవేట్ యజమాన్యం కు బలోపేతం చేస్తున్న విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**



అక్షరవిజేత మహబూబాబాద్
మహబూబాబాద్ జిల్లాల్లో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం పుస్తకాలు,ఫీజులు,యూనిఫాంలో పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారు.వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చదివించాలనే మోజుల్లో నాన్న అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు.కనీస మౌలిక వసతులు లేకున్నా అధిక ఫీజులు పాఠశాలలకు ఆట స్థలం కానీ కనీస మౌలిక వసతులు గాని లేవు.విద్యాశాఖ అధికారులు ముడుపులు తీసుకుని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి.ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు,యూనిఫామ్ పేరుతో ఈ ఏడాది గతంలో ఉన్నప్పుడు లేని విధంగా దోపిడీ చేస్తున్నారు.ఒక్కొక్క విద్యార్థినుంచి తరగతులను బట్టి6వేల నుంచి10వేల వరకు పుస్తకాల కోసం యూనిఫామ్ కు4000నుంచి 6000వసూలు చేస్తున్నారు.ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూలు చేయటం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు ప్రైవేటు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న యూనిఫాం పేరు తో దోచుకుంటున్న ప్రైవేటు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రైవేటు వ్యవస్థ ఫీజు లను,తగ్గించాలని అన్నారు.విద్యాశాఖ అధికారులు ఆదేశాలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రక్తహీనత నివారణ మాత్రల పంపిణీ పై అవగాహన సదస్సు....





మరికల్: పేట జిల్లా మరికల్ మండల వనరుల కేంద్రం వద్ద సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రక్తహీనత నివారణ మాత్రల పంపిణీ పై మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులకు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి హెచ్ సి వైద్యులు కిరిటి మరియు అరవింద్ మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థులకు వీక్లీ ఐరన్ పోలిక్ యాసిడ్ సప్లిమెంట్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలని అంశంపై అవగాహన కల్పిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పావని గారు, మండల నోడల్ ఆఫీసర్ మనోరంజని , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్ర సిబ్బంది శ్రీ ప్రవీణ్ కుమార్ గారు, హరి ప్రసాద్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ విధానాల నుండి ప్రజలని రక్షించండి .....

అక్షర విజేత కోటనందూరు.
మోడి విధానాల నుండి ప్రజల్ని రక్షించండి .దేశాన్ని కాపాడమని కోరుతూ , న్యాయ సహిత సెక్షన్ 106(2) హిట్ %�డ% రన్ చట్టాన్ని రద్దు చేయాలి అని 2024 జులై 1న కోటనందూరు సెంటర్ లో ఆందోళన చేయడం జరిగింది-
కోటనందూరు మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు(సోమవారం) ఉదయం 10 గంటల నుండి కోటనందూరు సెంటర్లో ప్రైవేట్ స్కూల్ బస్ ,ఆటో మరియు ట్రాక్టర్ డ్రైవర్స్ నిరసన చేయడం జరిగింది సిఐటియు మండల కార్యదర్శి ఎస్కే పద్మ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు బాబురావు, రుఫీవుల్లా , శ్రీను మాట్లాడుతూ ఎంతవరకు అమలులో ఉన్న చట్టం ప్రకారం ఉద్దేశపూర్వకంగా లేదా నిర్లక్ష్యం లేదా దురుసు ప్రవర్తన వల్ల మరొకరి చనిపోతే ఇండియన్ పీనల్ కోడ్ 1860 ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండు విధించవచ్చని కానీ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భారతీయ న్యాయ సహిత 2023లోని సెక్షన్ 106 (2) ప్రకారం నిర్లక్ష్యం దురుసు చర్య వాళ్ళ లవ్వక వ్యక్తి చనిపోయిన సందర్భంలో పోలీసులకు మేజిస్ట్రేట్ తెలియజేయకుండా తప్పించుకుంటే ( హిట్ అండ్ రన్ ) సదురు ముద్దాయికి 10 సంవత్సరాలు దాకా జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుందని ఈ సెక్షన్ డ్రైవర్ల పాలేట ఊరుతాడు అని కొత్త చట్టంలోని సెక్షన్ శిఖరాలు బ్రిటిష్ కాలం నాటి చట్టంలోని శిక్షలు కంటే అధికమని దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 90 శాతం మానవేతర కారణాలతో జరుగుతున్నాయని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఐఐటి ఢిల్లీలో




ప్రమాదాలపై అధ్యయనం చేస్తున్న ప్రముఖ ప్రొఫెసర్ గీతం తివారి రుజువు చేశారని రహదారి నిర్మాణ లోపాల వల్ల ప్రపంచంలో రోడ్డు నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా మన దేశంలో రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని జాతీయ రహదారులు గ్రామ పట్టణ జనావాసాల మధ్యలోంచి నిర్మాణం చేయించడానికి వీలులేదని అన్ని రకాల వివిధ వేగాలతో వెళ్లే వాహనాలన్నీ ఒకే రోడ్డుపై వెళ్లాల్సి వస్తుందని అలా కాకుండా కనీసం చిన్న వాహనాలు ఒక లైన్ లో పెద్ద వాహనాలు మరొక లైన్లో వెళ్లే ఏర్పాటు ఉంటే ప్రమాదాలు కొంతవరకు తగ్గించవచ్చని అన్నారు నేషనల్ పర్మిట్ లారీలకు ఇద్దరు డ్రైవర్లు ఉండాలని నిబంధనను ప్రభుత్వం ఇటీవల తొలగించిందని రోజుల తరబడి డ్రైవ్ చేయాల్సి రావటం వల్ల విశ్రాంతికి అల్పాహారం కి రహదారి మధ్యలో ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం లేదని ఇవి కూడా ప్రమాదాలకు కారణాలని అన్నారు 1 న్యాయ సహిత 2023 చట్టాన్ని రద్దు చేయాలని 2 కార్మికులకి కనీసం వేతనం 26 ఇవ్వాలి 3 .రైతు పంటకు పెట్టుబడి 50 శాతం కలిపి గిట్టుబాటు ధర చట్టం చేయాలి 4. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చెయ్యాలి 4 ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి 600 వేతనం చెల్లించాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ కరుణ సాయి ఆటో యూనియన్ ,శ్రీ చైతన్య, మదర్ విద్యా సంస్థలు ,సాయి విద్యాసంస్థలు, బొద్దవరం ప్రణతి విద్యాసంస్థలు ,కే ఈ చెన్నయ్యపాలెం నుంచి శ్రీ విజన్ , కనుసా విద్యాసంస్థలు నారాయణ విద్యాసంస్థలు పాల్గొన్నాయి. అనంతరం ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్కుడుపల్లి బాబురావు , మాస గంగరాజు %యఉ% ఎస్ చిన్న దారకొండ నూకరాజు బి ప్రసాద్ నాగేశ్వరావు కొట్టం కుమారు న గూటాల ప్రసన్న. కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కోటనందూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం యువ నాయకుడు వెలాగా కృష్ణారావు.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా, కోటనందూరు లో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకట కృష్ణారావు, స్థానిక మాజీ సర్పంచులు అంకారెడ్డి సత్యనారాయణ, బోడపాటి సత్యనారాయణతో కలిసి అవ్వాతాతలకు పెన్షన్లు పంపిణీ చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముగ్గురు నాయకులు మీడియాతో మాట్లాడుతూ, ఈరోజు ఆంధ్రప్రదేశ్ అంతా పండగ వాతావరణం లో ఉందని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3000 రూపాయలు నుండి 4000 రూపాయలకు పెన్షన్ పెంచుతానని అలాగే కాకుండా ఏప్రిల్ నుండి అమలు చేస్తానని చెప్పి ఈ పాత బకాయిలు 3000 రూపాయలు జులై నెలకు 4000 రూపాయలు మొత్తం 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పెన్షన్ ఇవ్వడం పట్ల ఈరోజు అవ్వతాతలు కళ్ళల్లో ఆనందం చూసామని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందు ముందు అభివృద్ధి సంక్షేమ తో పాటు ఇచ్చిన హామీలన్నీ త్వరలోనే నెరవేరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా రామకృష్ణ, గింజాల చెల్లారావు, షేక్ మీరాబాయి,చింతల శ్రీను, పడాల సత్యనారాయణ, పల్లా కిషోర్, ఏనుగుపల్లి ప్రవీణ్




తదితరులు పాల్గొన్నారు.

## వర్షా కాలంలో ప్రజలను రోగాల భారిన పడకుండా ముందస్తు చర్యల కు ఆదేశం

## నర్సాపూర్ పురపాలక సంస్థ చైర్ పర్సన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
సోమవారం నాడు నర్సాపూర్ పురపాలిక సిబ్బందితో సమీక్ష సమావేశం చైర్ పర్సన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ నిర్వహించారు. ఇట్టి సమావేశంలో వార్డు అధికారులు ఎల్లవేళలా వార్డులలో మరియు వార్డు కౌన్సిలర్లకు అందుబాటులో ఉంటూ నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతతో విధులు నిర్వహించవలసిందిగ సూచించారు. ప్రస్తుత వర్షాకాలం యందు శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి వాటిని మరమ్మతులు చేసుకొనుటకు లేదా తొలగించుటకు గాను సదరు ఇంటి యజమానులకు నోటీసులు జారీ చెయ్యాలని ఆదేశించారు. సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించించాలని అన్నారు. మరియు ప్రస్తుత వర్షాకాలం యందు అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేసి రోగాల భారీ నుండి కాపాడేందుకు తగు ముందస్తు చర్యల తీసుకోవాలని సిబ్బందిని ఆయన ఆదేశించడం జరిగింది.
ఇట్టి సమావేశంలో కమీషనర్ శ్రీ జైత్ రామ్ నాయక్, మేనేజర్ శ్రీ వి. మధుసూదన్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ




సమయపాలన పాటించించాలని అన్నారు. మరియు ప్రస్తుత వర్షాకాలం యందు అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేసి రోగాల భారీ నుండి కాపాడేందుకు తగు ముందస్తు చర్యల తీసుకోవాలని సిబ్బందిని ఆయన ఆదేశించడం జరిగింది.
ఇట్టి సమావేశంలో కమీషనర్ శ్రీ జైత్ రామ్ నాయక్, మేనేజర్ శ్రీ వి. మధుసూదన్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కిష్టయ్య, వార్డు అధికారులు మరియు పురపాలక కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ జవాన్లు పాల్గొనడం జరిగింది.కిష్టయ్య, వార్డు అధికారులు మరియు పురపాలక కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ జవాన్లు పాల్గొనడం జరిగింది.

## యువత మత్తు పనియలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు.



అక్షరవిజేత ,హైదరాబాద్ ప్రతినిధి:
సామాజిక సామాజిక కర్త ఈశ్వర పాటిల్ గౌడ్అప్స సంస్థ ఆధ్వర్యంలో కవాడి గూడ లోని యువకులు మద్యపానం కలిగే అనర్థాలు దాని వలన కలిగే సమాస్యలపై బెంగళూరు లోని ఈశ్వరపటిల్ గౌడ యువజనులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందియువకులు మద్యాన్ని బానిస కావద్దు తొలి దశలో మానసిక వైద్యులను సంప్రదించి వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలని మానసిక రుగ్మత ఉన్నవారు అదిలోనేట్ సమస్య ను గుర్తించి వైద్యనిపిని సంప్రదించండి అన్నారుమా సంస్థ మురికివాడల (స్లమ్స్) లో ఉన్న వారిని మద్యపానానికి దూరంగా ఉండాలని తమ బంగారు జీవితాలని నాశనం చేసుకోవద్దు. . తమ పిల్లల జీవితాలను నాశనం చేయవద్దు డాక్టర్ వైద్యసలహాలు కావాలంటే అప్స సామాజిక కార్యకర్తను సంప్రించండి అన్నారు అనంతరం. బందనగర్ బస్తీ ప్రెసిడెంట్ బిజెపి సీనియర్ సామాజిక కార్యకర్త కుమార్ గౌడ్ మాట్లాడుతూ వేరే రాష్ట్ర నుండి వచ్చి మా బండ నగర్ బస్తీ సందర్శించి మాకు మద్యపానమ్ పై కలిగే యువకులకు . వివరించడం సంతోష మా వాట్సాప్ నంబర్ సంప్రదించాలని నంబర్ సూచించారు 8151955973అన్నారు అప్స సంస్థ ప్రతినిధులు ప్రతిట్ సమస్య కు పరిష్కారం చెప్పడమే కాకుండా పేదవారికి వివిధ సంస్థ ద్వారా సహాయం చేయడం సంతోష కరం అన్నారుఈ కార్యక్రమానికి అప్స సీనియర్ కార్యకర్తలు బొట్టు రమేష్. బస్వరాజు సామాజిక కార్యకర్త శ్రావణి. ముస్తాల లావణ్య . యువజన సభ్యులు మహిళా సంగ సభ్యులూ పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుంది. యనమల దివ్య. ఎమ్మెల్యే



అక్షర విజేత కోటనందూరు.
పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధి కి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని తుని శాసనసభ్యురాలు యనమల దివ్య అన్నారు. తుని గొల్లప్పారావు సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ ఏర్పాటుచేసిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దివ్య స్థానిక తారకరామా నగర్, మేదర పేటలో పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పెన్షన్ల సృష్టికర్త నందమూరి తారక రామారావు అని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాట ప్రకారం పేద ప్రజలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గత మూడు నెలల బకాయిలు 3000 రూపాయలు తో కలిపి జూలై నెలకు 4000 కలిపి మొత్తం 7000 రూపాయలు ఇస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు సమానంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసుమంచి శోభారాణి, సత్యనారాయణ, మళ్ల గణేష్, కుక్కడపు బాలాజీ, బిజెపి కన్వీనర్ వెలుగులు గోపాలకృష్ణ, రామచంద్ర రాజు, నార్ల తాతాజీ, అల్లు రాజు, బోడపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

